# బ్రద్దలైన తొట్లు

ప్రభువా, నేను నమ్ముచున్నాను, ప్రభువా, నేను నమ్ముచున్నాను,
సమస్తము సాధ్యమే, ప్రభువా, నేను నమ్ముచున్నాను.

ఒక్క క్షణము మనం నిలబడి మరియు మన తలలు వంచుదాము.

2 ప్రభువైన యేసు, దీనిని పాడటంతో, మేము నమ్ముచున్నామని, మా దీనమైన విధానంలో నీకు వ్యక్తపరచుటకు, మేము ప్రయత్నిస్తున్నాము. మరియు ప్రభువా, ఇప్పుడు నీవు, జీవపు రొట్టెను విరుచుటను కొనసాగిస్తూ, నీ వాక్యములో నుండి, మాకు అవసరమైనదానిని మాకు అనుగ్రహిస్తావని మేము ప్రార్థిస్తున్నాము. యేసు నామములో మేము దానిని అడుగుచున్నాము. ఆమేన్.

3 మీరు కూర్చొనవచ్చు. మనము, ఇప్పుడు నేను ఆమేన్ అనే ఆ సంతృప్తికరమైన పదమును పలికినయెడల, దేవునియొక్క మహనీయమైన ఆశీర్వాదములు జనసమూహముపై నిలుస్తాయని నేను ఎంతో నిశ్చయతను కలిగియున్నాను.

4 ఈ ఉదయం నేను కూర్చొని కూటమును జాగ్రత్తగా ఆలకించాను, ప్రతి ఒక్కరు వివిధ రీతులలో వారి సాక్ష్యాలను వ్యక్తపరచుటను గూర్చి, నేను ఆనందించాను. మరియు క్రొత్తగా వచ్చినవారు చెప్పేది వినుటకు బాగున్నది, ఇక్కడున్న బాప్టిస్టు సహోదరుడు దానిని కొంచెం తప్పుగా తలంచినందుకు క్షమాపణ చెప్పుటకు వచ్చాడు. కావున తాను పొరపాటు చేసాడని తలంచుటకు చాలినంత మనిషిగా, లేదా——లేదా అంత గౌరవప్రదంగా ఉండగలిగే ఒకరిని, అటువంటి ఒక మానవుడిని, నేను——నేను నిశ్చయంగా అభినందిస్తాను. అతడు సరిగ్గా నాకు క్షమాపణ చెప్పలేదు, అతడు క్షమాపణ చెప్పుచున్నది నాకు కాదు, అది దేవునికేయై యున్నది. కావున నేను——నేను దానిని అభినందిస్తాను, చూడండి. దేవుడు మన సహోదరుడిని, మరియు అతనియొక్క సువార్తికుడైన సహోదరుడిని ఆశీర్వదించును గాక.

5 మై, ఆ బాప్టిస్టు, మీకు తెలుసు కదా, ఒకప్పుడు స్వయంగా నేనే ఒక బాప్టిస్టు సంఘానికి చెందియుండేవాణ్ణి. మిషనరీ బాప్టిస్టు సంఘములో నేను ఒక సభ్యుడను. నేను ప్రజల మధ్యకు వచ్చినప్పుడు, మీరెలా భావిస్తారో నాకు తెలుసు. నాకు కూడా అదే అనుభూతి కలిగినది, నాకు——నాకు తెలియని ఏదో ఒకదానితో నింపబడియున్నాను.

6 ఒక పెంతెకొస్తు వ్యక్తిని నేను చూసిన నా మొదటి అనుభవము నాకు జ్ఞాపకమున్నది, అది మిషిగాన్ లోని, డొవాగియాక్ లోయైయున్నది...నన్ను మన్నించండి, అప్పుడు నేను చేపల వేటకై డొవాగియాక్ లో ఉన్నాను, మరియు డొవాగియాక్ నుండి, ఇండియానాకు వచ్చుచున్నాను. మరైతే కార్లమీద మరియు మొదలగువాటి మీద అంతటా "యేసు" అను పేరును నేను చూశాను, మరియు ఆ రోజు నేను వారి కూటములలోని ప్రసంగాలు విన్నాను. మరియు ఆ మరుసటి రోజు, కొన్ని మాటలు చెప్పుటకు, వేదికమీదకి రమ్మని వారు నన్ను

అడిగారు, మరియు నేను అలాగే చేశాను. మరియు నేను...నేను ఏ సంఘానికి చెందినవాడినని వారు నన్ను అడిగారు, మరియు నేను ఒక బాప్టిస్టునని వారికి చెప్పాను.

7 మరియు ఆ రాత్రి ప్రసంగించుటకు వారు వృద్ధుడైన ఒక నల్లజాతీయ వ్యక్తిని కలిగియున్నారు, మరియు అతడు అతనియొక్క ఎనభైలలో ఉండియుంటాడు, మరియు అతడు వేదికపైకి వచ్చాడు. ఆ వృద్ధుడు, వారు దాదాపు అతడిని నడిపించాల్సి వచ్చినది. అతడు, అటువంటి ఒక పొడవాటి సేవకుల కోటును వేసుకొనియున్నాడు, దానికి వెల్వెట్ కాలర్ ఉన్నది, మరియు చుట్టూరా కేవలం కొంచెం తెల్లని జుట్టు ఉన్నది. మరియు నేను ఇట్లనుకున్నాను, "ఇక్కడ ఈ పురుషులు మరియు వేదపండితులు, ఈ గొప్ప వ్యక్తులందరూ ఉండగా, ఈ కూడిక ఇలాంటి ఒక వ్యక్తికి ఇవ్వబడుటకు వారు ఎలా అనుమతించారు? సరి, ఈ వృద్ధుడు ఎక్కడో ఒక దగ్గర, ఒక కుర్చీలో కూర్చొనియుండవలసి యున్నది."

8 యేసు ఇక్కడ భూమిమీద ఏమి చేశాడన్నదాని గురించి వారు ఆ దినమున ప్రసంగిస్తూ ఉన్నారు. మరియు, అతడైతే, తన అంశమును యోబు :7, 20, నుండి తీసుకున్నాడని నేను అనుకుంటున్నాను, ఆ లేఖనమేనని, నేను ఖచ్చితంగా చెప్పలేను. ఏదేమైనా, ఇది కొటేషనైయున్నది, లేదా దానిలో కొంత భాగమైయున్నది, "నేను భూమికి పునాదులు వేసినప్పుడు నీవెక్కడ నుంటివి, ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాడినప్పుడు, మరియు దేవుని కుమారులు ఆనందించి జయధ్వనులు చేసినప్పుడు నీవెక్కడ నున్నావు?" మరియు వారు భూమిమీద ఏమి జరిగినది అనేదాని గురించి మాట్లాడుచుండగా, అతడేమో పరలోకములో ఏమి జరిగినది అనేదాని గురించి మాట్లాడినాడు.

9 మరియు దాదాపు, అతడు మాట్లాడుచున్న ఐదు నిమిషాల తరువాత, ప్రభువుయొక్క ఆత్మ అతణ్ణి తాకినది, మరియు అతడు నేలపై ఎంతో ఎత్తునకు గంతువేసి మరియు తన పాదాలను కొట్టాడు. మై, అక్కడ ఎంతో స్థలమున్నది, దాదాపు ఈ వేదికలో సగం స్థలమున్నది; మరియు అతడు నడుచుకుంటూ వెళ్ళి, ఇట్లన్నాడు, "ఇక్కడ పైన నేను బోధించడానికి చాలినంత స్థలమును మీరు అసలు కలిగిలేరు."

10 మంచిది, అప్పుడు నేను సుమారు ఇరవై సంవత్సరాల వయస్సు గలవాడను. నేను ఇట్లనుకున్నాను, "ఆ—ఆ వృద్ధునికి అది అలాగు చేసినట్లైతే, అది నాకేమి చేస్తుంది?" చూశారా?

11 మనము నిశ్చయంగా వారిని మన సహవాసములోనికి స్వాగతిస్తున్నామని తెలియజేస్తూ, మన నూతన సహోదరుల కొరకు ప్రతిదానిని క్రమంగా ఉంచుటకు చెప్పుచున్నాను. నేను చూస్తున్నాను, ఒక యాజకుడు ఇక్కడ కూర్చున్నట్లు వారు చెప్పారని నేను నమ్ముచున్నాను, నేను అనుకుంటున్నాను; మరి, నేను ఐరిష్ వాడనైయున్నాను, నా ప్రజలు క్యాథలిక్కులైయున్నారు. మరియు కావున ఇంకొంతమంది ఉన్నారు, బాప్టిస్టులు మరియు ఇతరమైనవారు ఉన్నారు. కొద్దిసేపటి క్రితం, మీరు కొద్దిగా తికమకపడియుండవచ్చును. సహోదరులెవ్వరూ దాని గురించి మాట్లాడకపోవుటను నేను గమనించాను, అయితే నేను దానిని సరిచేయుటకు ప్రయత్నిస్తానని నేను తలంచాను. ఎప్పుడైతే సహోదరుడు షకారియన్...ప్రభువుయొక్క రాకడ ఎంతో సమీపంగా ఉన్నదని ఎరుగుటవలన,

ఇక్కడున్న ఈ చక్కని ప్రసంగీకుడు ఎంతో ఆనందముతో నిండిపోయిన తరువాత, అతడు——అతడు మనతో, అన్యభాషలో మాట్లాడినాడు. మరియు అనువాదమును చెప్పే అనువాదకులను మనము కలిగియున్నాము. దాని గురించి, లేఖనము ఇట్లు చెప్పుచున్నది, "అనువాదకుడు లేనియెడల, అప్పుడు వారు మౌనముగా ఉండవలెను." అయితే వారు భాషలలో మాట్లాడి మరియు పిదప దానికి అర్థము చెప్పినయెడల——చెప్పినయెడల, అది ప్రవచనము అవుతుంది. కావున వారు——వారిద్దరూ ఒకే సమయములో మాట్లాడుటను బట్టి కొద్దిగా గందరగోళమైనది. ఇప్పుడు, అది రవ్వంత కూడా గందరగోళంగా లేదు, చూడండి; ఎందుకంటే, వారిలో ఒకరు అనువాదమును ఇచ్చుచున్నారు, మరొకరు ప్రవచించుచున్నారు. చూశారా? కావున అది...

12 మన సహోదరులకు అర్థం కానియెడల, వారికి అర్థమగునట్లు చేస్తానని నేను అనుకున్నాను, ఎందుకంటే వారిలో ఒకరు సరిగ్గా...ఒకొక్కరిదాని కాలవ్యవధిని మీరు గమనించారా? మరియు మరొక వ్యక్తి, స్వయంగా తాను, ఎంతగా నింపబడ్డాడంటే, దేవుని ఆత్మ ఒక వ్యక్తి ద్వారా ప్రవచిస్తుండగా; మరొక వ్యక్తి అనువదించుచున్నాడు, అనువాదము చెప్పుచున్నాడు. తద్వారా అది స్పష్టమగునట్లు, మీరు...మనము...కొన్నిసార్లు, ప్రకృతి సంబంధమైన మనస్సుకు...సరిగ్గా ఈ ఉదయం క్షమాపణ చెప్పిన మన ప్రశస్త సహోదరుని వలెనున్నది. అర్థం కాని వ్యక్తికి అది కొంచెం గందరగోళంగా ఉంటుంది. అయితే, లోపల ఉన్నవారికి, మనము ఉన్నట్టి యుద్ధములోనున్న యుద్ధవీరులు, ఏమిటీ, ఈ సంగతులు ఏమిటన్నది, మనము గ్రహిస్తాము. కావున అది పర్వాలేదంటే, నేను దాని గురించి ఏదైనా చెప్తానని నేను అనుకున్నాను.

13 ఇప్పుడు, దీనిని చెప్పుటకు ఇది స్థలము కాదని నాకు——నాకు తెలుసు. అయితే ప్రతి ఒక్కరు చిన్న చిన్న విషయాలను చెప్తూ ఉండటాన్ని బట్టి, నేను... మీకు తెలుసు కదా, ఆ వ్యక్తి ఇట్లన్నాడు, ఆ నల్లజాతీయుడు ఇట్లన్నాడు, "నేను బోధించుటకు చాలినంత స్థలమును మీరు కలిగిలేరు." నేను మాట్లాడుటకు చాలినంత సమయమును మీరు కలిగిలేరు. [సంఘము చప్పట్లు కొట్టుచున్నది——సంపా.] ఎక్కువసేపు మాట్లాడినట్లవుతుంది.

14 ఒక రోజు ఒక వ్యక్తి, ఇట్లన్నాడు, "ఒక దైవసేవకుడు వచ్చాడు, అతడు ఇరవై సంవత్సరములు ఒక సంఘానికి సంఘకాపరిగా ఉన్నాడు. మరియు అతడు తన సంఘములో ప్రతి ఆదివారము ఉదయం సరిగ్గా ముప్పై నిముషాలే ప్రసంగించేవాడు." ఇంకా అతడు ఇట్లు చెప్పాడు, "ఈ ఆదివారం ఉదయము, అతడు మూడు గంటలు ప్రసంగించాడు."

15 మరియు కావున సంఘపెద్దలు అతడిని లోపలికి పిలిచి, మరియు ఇట్లన్నారు, "సంఘకాపరి గారు, నిజంగా మేము నిన్ను అభినందిస్తున్నాము." ఇట్లన్నారు, "నీవు బైబిల్ కొరకును మరియు దానియొక్క హక్కుల కొరకును నిలబడతావని ఎల్లప్పుడు మేము——మేము ఎరిగియున్నాము." మరియు పిదప ఇట్లన్నారు, "మరియు మేము దేవుని యెదుట స్వచ్ఛముగా మరియు శుద్ధముగా ఉండుటకు నీవు ఎల్లప్పుడు మమ్మల్ని సరిచేస్తుంటావు. మరియు మేము నిన్ను నిజంగా అభినందిస్తున్నాము, మరియు నీవు దేవుని సేవకుడవని మేము నమ్ముచున్నాము. మరియు ఈ ఉదయము ఆ వర్తమానమును మేము నిజంగా

అభినందిస్తున్నాము. కానీ," ఇట్లన్నారు, "మేము నిన్ను ఒక్క విషయం గురించి అడగాలనుకుంటున్నాము." ఇట్లన్నారు, "సంఘ పెద్దలుగా, నీవు ప్రసంగించే సమయమును మేము లెక్కించాము." ఇట్లన్నారు, "ప్రతి ఆదివారం ఉదయము నీవు ఖచ్చితంగా ముప్పై నిముషాలు ప్రసంగించేవాడివి, మరి ఈ రోజు మాత్రం నీవు మూడు గంటలు ప్రసంగించావు." ఇట్లన్నారు, "ఇప్పుడు జ్ఞాపకముంచుకో, దానిలో ప్రతి భాగమును మేము అభినందిస్తున్నాము. అది మంచిగానే ఉన్నది." మీకు తెలుసు కదా, అలా అతడికి కొద్దిగా మంచిగా అనిపించేటట్లు చేస్తున్నారు.

16 అతడు ఇట్లన్నాడు, "సరే, సహోదరులారా, అదెలా జరిగినదో నేను మీకు చెప్తాను." ఇట్లు చెప్పాడు, "ప్రతి ఉదయమున నేను...నేను వేదిక మీదకు పిలువబడినప్పుడు," ఇట్లన్నాడు, "లైఫ్ సేవర్ అనే ఆ చిన్న మిఠాయి బిళ్ళలలో ఒకదానిని నా నోటిలో వేసుకునేవాణ్ణి," ఇట్లు చెప్పాడు, "మరియు నేను కేవలం దానిని చప్పరిస్తూ ఉంటాను." మరియు ఇట్లు చెప్పాడు, "ఆ లైఫ్ సేవర్ మిఠాయి బిళ్ళ అయిపోయినప్పుడు," ఇట్లన్నాడు, దానికి సరిగ్గా ముప్పై నిముషాలు మాత్రమే పడుతుంది," ఇంకా ఇట్లన్నాడు, అప్పుడు నేను బోధించుటను ఆపివేస్తాను." అతడు ఇట్లన్నాడు, "మీకు తెలుసా, ఈ ఉదయము, సమయము దాటిపోయానని నేను అనుకున్నాను. నేను దానిని బయటకు ఊసాను, అయితే నేను నా నోట్లో ఒక గుండీని వేసుకొనియున్నాను."

17 నేను దేనిని వేసుకోబోవడంలేదు, కావున మన జేబుల్లో మనమెటువంటి గుండీలను కలిగిలేమని మనము ఆశిస్తున్నాము. అయితే మనము...అది ఇక్కడ అగౌరవంగా అనిపించలేదని నేను ఆశిస్తున్నాను. అయితే నేను...మీకు తెలుసు కదా, దేవుడే చమత్కారమును కలిగియున్నాడు, మీకు తెలుసు కదా.

18 కావున ఇక్కడ ఉండి మరియు ఈ సహవాసపు సమయమును కలిగియుండుటకు మేమెంతగానో కృతజ్ఞులమైయున్నాము, మరియు—మరియు నా స్వంత సామాన్యమైన విధానములో మరొక్కసారి జీవపురొట్టెను విరుచుటకై ఈ ఘనమైన భాగ్యమును కలిగియున్నందుకు కృతజ్ఞుడనైయున్నాను. నాకు తెలుసు, గత రాత్రి ఇక్కడ మాట్లాడినట్టి ఇంగ్లాండువాడైన ఆ వ్యక్తి వలె, వేదపండితులు ఉండగా; మై, నా ఏడవ-తరగతి విద్యతో, అటువంటి ఒక వ్యక్తి వెనుక నిలబడుటకు నేను ఇష్టపడను. అయితే నా హృదయములో ఉన్న భావమును దేవుడు మీకు అనువాదము చేస్తాడని నేను ఆశిస్తున్నాను. చూశారా? నా మాటలు సరియైనవి కాకపోయి ఉన్నా, నా ఉద్దేశ్యములు, సరియైనవని, నేను—నేను నమ్ముతున్నాను.

19 ఇప్పుడు మనము లేఖనములో చదువుదాము. మీలో అనేకులు అనుసరించుటకు ఇష్టపడతారు. మరియు ఈ ఉదయం, కేవలం కొద్ది క్షణాలు, ప్రవక్తయైన, యిర్మీయా గ్రంథములోనుండి, నేను చదవబోవుచున్నాను, 2వ అధ్యాయము, మరియు ఇప్పుడు నేను 1వ వచనముతో ప్రారంభించబోవుచున్నాను.

*మరియు **యెహోవా** వాక్కు, నాకు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను,*

*నీవు వెళ్ళి, యెరూషలేము నివాసుల చెవులలో ఈ సమాచారము ప్రకటించుము, యెహోవా సెలవిచ్చునదేమనగా; నీవు అరణ్యములోను,*

*మరియు విత్తనములు వేయదగని దేశములోను, నన్ను వెంబడించుచు, నీ యౌవనకాలములో నీవు చూపిన అనురాగమును, మరియు నీ వైవాహిక ప్రేమను నేను జ్ఞాపకము చేసికొనుచున్నాను.*

*అప్పుడు ఇశ్రాయేలు యెహోవాకు ప్రతిష్ఠితజనమును, ఆయన రాబడికి ప్రథమ ఫలమును ఆయెను: అతని లయపరచు వారందరు... మరి శిక్షకు పాత్రులైరి; వారికి కీడు సంభవించును; ఇదే* ***యెహోవా*** *వాక్కు.*

*యాకోబు ఇంటివారలారా, ఇశ్రాయేలు ఇంటివారవారలారా, మీరందరు యెహోవా వాక్కు వినుడి:*

***యెహోవా*** *ఈలాగు సెలవిచ్చుచున్నాడు, నాయందు ఏ దుర్నీతి చూచి, మీ పితరులు వ్యర్థమైనదాని ననుసరించి, తాము వ్యర్థులగునట్లు, నాయొద్ద నుండి దూరముగా తొలగిపోయిరి?*

*ఐగుప్తు దేశములో నుండి, మమ్మును రప్పించిన యెహోవా ఎక్కడ నున్నాడని, అరణ్యములో అనగా, ఎడారులు, గోతులుగల దేశములో, అనావృష్టియు గాఢంధకారమును కలిగి, యెవరును సంచారమైనను, మరియు...నివాసమైనను చేయని దేశములో మమ్మును నడిపించిన యెహోవా యెక్కడ ఉన్నాడని జనులు అడుగుట లేదు?*

*దాని ఫలములను శ్రేష్టపదార్థములను తినునట్లు, నేను ఫలవంతమైన దేశములోనికి మిమ్మును రప్పింపగా; మీరు ప్రవేశించి, నా దేశమును, అపవిత్రపరచి, నా స్వాస్థ్యమును హేయమైనదిగా చేసితిరి.*

*మరియు యెహోవా యెక్కడ ఉన్నాడు? అని యాజకులడుగరు, మరియు ధర్మశాస్త్రోపదేశకులు నన్నెరుగరు: మరియు ఏలికలును నా మీద తిరుగుబాటు చేయుదురు, ప్రవక్తలు బయలుపేరట ప్రవచనములు చెప్పుదురు, మరియు నిష్ప్రయోజనమైనవాటిని అనుసరింతురు.*

*అందునుబట్టి నేను...నేనికమీదట మీతోను, మీ పిల్లలతోను వ్యాజ్యమాడెదను, ఇది* ***యెహోవా*** *వాక్కు.*

*ఏలయనగా...కిత్తీయుల ద్వీపములకు పోయి, చూడుడి; మరియు కేదారులో, బాగుగా విచారించి తెలుసుకొనుడి ఏమిటనగా, మీలో జరిగిన ప్రకారము ఎక్కడనైనను జరిగినదేమో చూడండి.*

*అసలు...దైవము కానటువంటి తమ దేవతలను, ఏ జనమైనను ఎప్పుడైనను మార్చుకొనెనా? అయినను నా ప్రజలు ప్రయోజనము లేనిదానికై తమ మహిమను మార్చుకొనిరి.*

*ఓ ఆకాశమా, నీవు దీనిబట్టి, విస్మయపడుము, తీవ్రముగా భయపడుము,...బొత్తిగా పాడైపొమ్ము, ఇదే* ***యెహోవా*** *వాక్కు.*

*నా జనులు రెండు నేరములు చేసియున్నారు; జీవజలముల ఊటనైన నన్ను విడిచియున్నారు, తమ కొరకు తొట్లను, అనగా బ్రద్దలై, నీళ్ళు నిలువని తొట్లను తొలిపించుకొనియున్నారు.*

20 చదవబడిన ఆయనయొక్క వాక్యమునకు ప్రభువు తన దీవెనలను జతచేయును గాక. మరియు దాని నుండి, ఈ విధమైన ఒక పాఠ్యాంశమును తీసుకొనుటకు నేను ఇష్టపడుచున్నాను, *బ్రద్దలైన తొట్లు.*

21 ఈ ఉదయము, ఈ లేఖనము చదివినప్పుడు; మరి, లేఖనములన్నియు ప్రేరేపణ ద్వారా ఇవ్వబడియున్నవి. మరియు మనము దిద్దుబాటు కొరకు మరియు గ్రహింపు కొరకు దేవుని ఇంటికి మనము వస్తాము. మరియు కొన్నిసార్లు మనము...దారిలో ఉన్న ఏదైనా చిన్న విషయాన్ని చూస్తుంటాము.

22 కొద్దిసేపటి క్రితం ఈ మిలిటరీ వ్యక్తి, మనతో మాట్లాడుతూ, మరియు కొన్ని వస్తువులు, బహుశా ఒక దేశము ఒక ఫలానా క్షిపణిని, లేదా—లేదా అటువంటివాటికి సంబంధించిన దేనినో కలిగియున్నదని, మరియు మనము దానిని ఎదుర్కోవడానికి, ఒక—ఒక మిలిటరీ వ్యూహంతో మనము ఏదో ఒకదానిని కనుగొనవలసియున్నదని చెప్పినట్లే ఉన్నది.

23 మంచిది, ఒక సంఘములో, ఒక వ్యక్తి బోధిస్తున్న స్థలంలో కూడా అదే విధంగా ఉంటుంది, లేదా అతడు రంగములో ఉన్న ఒక సువార్తికుడైనా అదే విధంగా ఉంటుంది. తిరుగుబాట్లు, మరియు అటువంటిదేదైనా, మొదలవ్వడాన్ని, జరగడాన్ని అతడు చూసినప్పుడు, దానియొక్క ప్రారంభదశలో లేదా అది ఏ విధంగా ఉన్నప్పటికినీ, ఆ వ్యక్తియే, అతడు దేవునియొక్క సేవకుడైతే, ప్రజలు దానినుండి దూరముగా ఉండునట్లు ఆ సంగతిని వారి మనస్సులనుండి ఎంతో దూరంగా ఉంచుటకు ప్రయత్నిస్తాడు. మరియు అటువంటిది జరగాలని, మనము అటువంటి పరిస్థితులలోకి వెళ్ళాలని మనము కోరడంలేదు.

24 ఇప్పుడు, ఇక్కడ యిర్మియా కాలంలో, అతని ప్రవచనముయొక్క కాలంలో, యెషయా—యెషయా మరణము నుండి అప్పటికి దాదాపు అరవై సంవత్సరాలైనది. మరియు వారు దాదాపు అరవై సంవత్సరాలు ఒక పెద్ద ప్రవక్త లేకుండా ఉన్నారు. హబక్కూకు మరియు కొందరు చిన్న ప్రవక్తలున్నారు, అయితే యెషయానే చివరి పెద్ద ప్రవక్తగా ఉన్నాడు. మరియు ఈ కాలమందు ప్రజలు, వారిని బయటకు పిలవడానికి, ఎవ్వరినీ కలిగిలేరు. వారు చెదిరిపోయారు. అయిననూ, వారు దేవుని ప్రజలైయున్నారు, ఇప్పుడు మనము వారిని కనుగొంటున్నట్టి ఈ—ఈ స్థితిలోనికి చెదిరిపోయి ఉన్నారు, యిర్మీయా వారికి ప్రవచించుటకై వచ్చియుండగా వారు అట్లు ఉన్నారు. మరియు యిర్మియా...చెరపట్టబడుటకు ముందు అతడు ప్రవచించాడు, ఇంకా అతడు కూడా వారితోపాటు చెరపట్టబడ్డాడు.

25 ఆ తరువాత, అవును, యిర్మియా తరువాత దానియేలు వచ్చాడు. మరియు దానియేలు, లేఖనముల ద్వారా, వారు అక్కడ ఉండనైయున్న ఆ డెబ్బది సంవత్సరముల గురించి, అతడు అవగాహనను కలిగియున్నాడని చెప్పాడు.

26 అవును, అది తక్కువ కాలముగా ఉంటుందని, రెండు సంవత్సరములలో, మంచిది దేవుడు వారినందరినీ తిరిగి తీసుకొనిరాబోవుచున్నాడని చెప్తూ, ఈ కాడిని, అతని మెడమీద పెట్టుకొనగోరిన, వేరొక ప్రవక్త, వారి మధ్యన ఉన్నాడు, అయితే యిర్మియా దానికి భిన్నముగా ఎరిగియున్నాడు. మరియు తప్పుగా

ప్రవచించిన ప్రవక్తకు ఏమి జరిగినదో మనకు తెలుసు, అదే సంవత్సరములో అతడు మరణించాడు. కావున దేవుడు అతణ్ణి నిలబడనివ్వలేదు.

27 మరియు ఇప్పుడు ఆ దినమున ఉన్నటువంటి ప్రజల పరిస్థితులను కూడా మనము గమనిస్తాము. ఇప్పుడు మీరు నన్ను అపార్థం చేసుకోవాలని నేను కోరడంలేదు, నేను——నా, ఉద్దేశ్యము...నేను ఏదైతే ఇక్కడ చెప్పనుద్దేశించానో, అట్టి కొన్ని లేఖనములు మరియు చిన్న నోట్సును కలిగియున్నాను.

28 గతంలో నేను నా——నా లేఖనాలను మరియు మొదలగువాటిని వ్రాసుకోవలసిన అవసరము ఉండేది కాదు. అయితే ఇరవై-ఐదును నేను రెండవ సారి దాటిన తరువాత, సరి, నేను——నేను మునుపటిలాగా జ్ఞాపకము పెట్టుకోలేకపోవుచున్నాను, కావున నేను ఒక లేఖనమును వ్రాసుకొని, మరియు దాని ద్వారా, నేను ఏమి చెప్పబోవుచున్నానో ఎరుగుతాను. మరియు పిదప రోగుల కొరకు ప్రార్థించడానికి మరియు మొదలగువాటికి, బయటకు వెళ్ళడం వంటివాటికి, అంత సమయం వెచ్చించిన తరువాత, నేను అసలు ధ్యానించాల్సిన విధంగా ధ్యానించుటకు నాకు సమయం లేదు.

29 ఇప్పుడు, అయితే ఈ దినముయొక్క ఈ గొప్ప ప్రవక్త, యిర్మియా అయ్యున్నాడు, మరియు అతడు ఆమోసు వంటివాడు మరియు రంగం మీదికి వచ్చిన అనేకమైన ఇతర ప్రవక్తలవంటివాడు. దేశముయొక్క స్థితిగతులు అతడు చూసినప్పుడు అతడు కుదిపివేయబడ్డాడు. ఇప్పుడు అక్కడ స్థలములున్నవి...

30 కొన్నిసార్లు మీరు ఒక దేశము గురించి మాట్లాడుచున్నప్పుడు, అది ఒక——ఒక ఫలానా గుంపువారిని చూపిస్తుందన్నట్లుగా దాని గురించి తలంచబడవచ్చును. అది అట్లు కాదు. అది ఒక పూర్తి దేశమును గూర్చిన దృశ్యమైయున్నది. మరియు ఈనాడు, యిర్మియా దినములలో ఉన్నదానికి ఒక——ఒక సరియైన పోలికగానున్న స్థితిగతులను ఈనాడు మనము కనుగొంటాము, ఎంతగా అంటే దేశము, మొత్తం, దాదాపు, విగ్రహారాధనలోనికి, వెళ్ళిపోయినది; ఎలాగంటే, దేవుని నుండి దూరముగా వెళ్ళిపోయినదని, నేను చెప్తాను. మరియు అలా మారడానికి, ప్రసంగ వేదికయొక్క బలహీనతయే కారణమైయున్నది. ఎందుకంటే, ప్రసంగ వేదిక సరిగ్గా ఉండియుంటే, మరియు దేవునియొక్క వాక్యముతో నిలిచియుంటే, దేవుడు ఇక్కడ మన మధ్య కదలాడుచున్నట్లే ఆయన ప్రతీ సంఘములోను ఉండేవాడు. అయితే వారు దానినుండి దూరంగా నడిపించారు. మరియు ఈ ఉదయము నేను——నేను ఆ విషయము గురించే మాట్లాడగోరుచున్నాను. మరియు ఇప్పుడు అది ప్రతీ కాలములలోనూ ఖచ్చితంగా సత్యమైయున్నదని మనం కనుగొంటాము.

31 కొద్దిసేపటి క్రితం అతని గురించి నేను ప్రస్తావించినది, అది ఆమోసు అని నేను నమ్ముచున్నాను, అతడు ఇట్లు చెప్పాడు, అదేదనగా తాను "ఒక ప్రవక్త కాదు, ఒక ప్రవక్తయొక్క కుమారుడును కాదు." అయితే, ఇట్లు చెప్పాడు, "సింహము గర్జించగా, భయపడనివాడెవడు?"

32 మరియు ఎన్నడైనా ఒక నిజమైన సింహము అరణ్యములో గర్జించడాన్ని ఎవరైనా వినినట్లైతే, ఇక్కడ ఈ బోనుల్లో మీరు వింటున్నవి కేవలం పిల్లికూతలైయున్నవి. అయితే అరణ్యములో ఒకటి గర్జించినప్పుడు మాత్రం, ప్రతీది

నిశ్శబ్దమైపోతుంది. వాటిని వేటాడుటకు, నేను అడవులలో ఉండియున్నాను. మరియు అది మృగాలకు రాజుయైయున్నది, మరియు ఆ సింహము గర్జించిన్నప్పుడు, చివరకు పురుగులు కూడా కీచుమనడం ఆపివేస్తాయి, ప్రతిది ఆపివేస్తుంది. ఆ——ఆ నక్కలు మరియు——మరియు హైనాల ఊలలు, మరియు ఇతర జంతువులు, మరియు కొండముచ్చులు మరియు కోతులయొక్క అరుపులు, పరుగుల శబ్దాలు, మన తలంపులు కూడా మనకు వినబడనంతగా ఉంటాయి; అయితే దూరాన్న ఒక సింహపు గర్జనను రానివ్వండి, మరి ప్రతీ పురుగు గోలచేయుటను ఆపిస్తాయి. చూడండి, అన్నియు దానికి భయపడతాయి. దానిని చంపగలిగేవి అనేకములున్నవి, మరి అయిననూ, అది మృగములన్నిటిలో రాజుగా గుర్తించబడినది.

33 అతడు ఇట్లన్నాడు, "సింహము గర్జించగా, భయపడనివాడెవడు?" అతడు ఇట్లు చెప్పాడు, "దేవుడు మాట సెలవియ్యగా, ప్రవచింపనివాడెవడు?"

34 మరియు అదియే, ఈనాడు పరిస్థితి మరలా అదే సవాలును ఎదుర్కొంటుందని, నేను అనుకుంటున్నాను. దేవుడు మాట్లాడినాడు. చూశారా? మరియు మనం గోడ మీద చేవ్రాతను చూస్తున్నాము, కావున మనం అంత్యకాలములో ఉన్నామని ప్రవచించి మరియు దానిని చూడటం ఎంతో సులభము.

35 మరియు దేవుడు ప్రతీ సంఘశాఖయొక్క విభాగమునుండి, క్యాథలిక్కు మొదలుకొని, ప్రొటెస్టెంటు సంఘాలన్నిటిలోనుండి, బుద్ధులనుండి మరియు ఇంకా-ఏమిటి, ఇండియానుండి, మరియు ఇంకా ఏమున్నవో వాటన్నిటినుండి, ఆయన తన ప్రజలను ఒక దగ్గరకు పిలచుచున్నాడు, వారిని సమకూర్చుచున్నాడు. మరియు నేను——నేను దాని కొరకు, ఈ దినము వచ్చుటను చూచుటకు సంతోషిస్తున్నాను. ఇప్పుడు మనము-‐-ఇది——ఇది ఒక గొప్ప దినమైయున్నది, అత్యంత ఘనమైన భాగ్యములలో ఒకటైయున్నది.

36 అదేమిటనగా, నేను ఎన్నుకోవాల్సివస్తే, లోకమనేది లేకముందే విషయం నాకు తెలిస్తే, మనము ఆత్మలుగా దేవునిలో భాగమైయుండినప్పుడే, అయితే మనమిప్పుడు భాగమయ్యే ఉన్నాము, ఏలయనగా జగత్తు పునాదికి ముందే మనము ఆయనతో ఉన్నాము. ఎందుకనగా, నిత్యజీవమునకు ఒకే ఒక్క రూపమున్నది, మరది దేవుడే. మరియు మనము ఆయనలో భాగమైయున్నాము. మనం ఎరిగియుండి మరియు——మరియు మనం ఆలోచించగలిగి, మరియు మనం ఉనికిని కలిగియుండేంత స్థితిలో మనము లేము; అయితే మనము ఏమైయున్నామో, ఆ విధంగానే మనము జగత్తు పునాది వేయబడకముందు ఆయనయొక్క తలంపులలో ఉన్నాము. ఎందుకనగా, నా కుమారుడు నాలో భాగమైయున్నట్లే, మరియు నేను నా తండ్రిలో భాగమైయున్నట్లే, మరి ఆ విధంగా మనము ఆయనలో భాగమైయున్నాము. ఆయనయొక్క ముందు జ్ఞానముద్వారా, మనము దేవుని కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము.

37 మరియు వెనుక అక్కడ, ఇప్పుడు నాకు తెలిసినదానిని నేను ఎరిగియుండి, మరియు కాలమంతటినీ నేను చూడగలిగియుండి, మరియు, "నీవు ఏ కాలములో జీవించగోరుచున్నావు?" అని ఆయన నన్ను అడిగినయెడల, ఇప్పుడున్న ఈ కాలములోనే అని నేను చెప్పియుండేవాణ్ణి, సరిగ్గా ప్రపంచ చరిత్రయొక్క

అంతమునకు ముందు, మరియు దేవునిరాజ్యము భూమిపైన స్థాపించబడుటకు ముందు అని నేను చెప్పియుండేవాణ్ణి. అన్ని కాలములలోకల్లా, సరిగా ఇప్పుడున్నదే అత్యంత మహిమకరమైన సమయమని నేను అనుకుంటున్నాను.

38 ఇక్కడ ఇశ్రాయేలీయులపై ప్రవక్త నేరారోపణ చేశాడని మనము కనుగొంటాము, దేవుడు అతణ్ణి అభిషేకించి మరియు అతణ్ణి బయటకు పంపినప్పుడు, వారు రెండు ప్రధానమైన పాపముల విషయమై నేరారోపణ చేయబడ్డారు. మరియు వారు చేసిన ఆ రెండు విషయాల గురించి మనము మాట్లాడగోరుచున్నాము. మరియు, దాని నుండి, మనము దాని ద్వారా అభివృద్ధి చెందగోరుచున్నాము. ఇప్పుడు, జీవజలముల ఊటయైన దేవుని నుండి, వారు తొలగిపోయారు, మరియు తమకొరకు తాము తొట్లను తొలిపించుకున్నారు. దేవుడు వారికి అనుగ్రహించిన దానినుండి వారు తొలగిపోయి, మరియు వారే తయారు చేసికున్న ఒకదానిని వారికొరకై తొలిపించుకున్నారు. మరియు ఈ తొట్లు, మీరు గమనించినట్లయితే, అవి పగిలిపోయినవి మరియు అవి కారుతూ ఉన్నవి.

39 ఇప్పుడు, ఒక పగిలిపోయిన తొట్టి నీళ్ళను నిలువ ఉంచలేదు. అవి కారిపోతాయి. నేను ఒక పొలములో పెంచబడ్డాను, మరియు ఒక పాత తొట్టి అంటే ఏమిటో, మరియు దానితో మనము ఎటువంటి ఇబ్బందులు పడతామో నాకు తెలుసు.

40 మరియు ఈ కారుచున్న తొట్టి, ఈ దినముకు చాలా బాగా సరిపోవుచున్న ఒక——ఒక చిత్రముగా ఉందని, నేను అనుకుంటున్నాను, మానవుడిని ఒక దగ్గరకు తెచ్చుటకు, ప్రజలను సమకూర్చుటకు, సంఘములను సమకూర్చుటకు, (మనయొక్క) మనము ప్రయత్నించిన ప్రతీది, అది ఎల్లప్పుడూ మేధస్సంబంధమైన ప్రయత్నముల పరిధిలోనే జరిగినది. మెథడిస్టులందరిని బ్యాప్టిస్టులుగా, బ్యాప్టిస్టులను మెథడిస్టులుగా, మరియు ఇతర సంఘశాఖలవారిని ఇతరమైనవారిగా మార్చుటకు మనం ప్రయత్నించాము. మరియు మొదటిగా, అది దేవుని ప్రణాళిక కానే కాదు.

41 దేవుడు కలుసుకొనుటకు ఒకే ఒక్క స్థలమును కలిగియున్నాడు. అక్కడ నిర్గమకాండములో ఆయన ఇట్లు చెప్పాడు, అదేమిటనగా, "నా నామమును ఉంచుటకు నేను ఒక స్థలమును ఎన్నుకున్నాను, మరియు నేను ప్రజలను కలుసుకునే ఒకే ఒక్క స్థలములో అదేయైయున్నది." మరియు ఆయన తన నామమును ఉంచుటకు ఒక స్థలమును ఎన్నుకున్నాడు. మరియు ఆయన తన నామము ఎక్కడ ఉంచాడో, అక్కడే ఆయన ఇశ్రాయేలీయులను కలుసుకున్నాడు. ఈనాడు కూడా ఆయన తన సంఘమును కలుసుకునే ఒక స్థలమును కలిగియున్నాడు, మరియు ఆయన ఆ నామమును ఎన్నుకున్నాడు, మరియు ఆ నామమే యేసుక్రీస్తు. మరియు అతడు యేసుక్రీస్తులో ఉండినప్పుడు, ఒక నిజమైన విశ్వాసిని అక్కడే ఆయన కలుసుకుంటాడు. అక్కడే దేవుడు తన నామమును ఉంచుటకు ఎన్నుకున్నాడు.

మీరు ఇట్లంటారు, "దేవుని నామమా?"

42 ఆయన ఇట్లు చెప్పాడు, "నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను."

కావున దేవుడు తన నామమును ఉంచినది అక్కడేయైయున్నది, అనగా క్రీస్తులోయైయున్నది. మరియు చిందించబడిన రక్తము క్రింద క్రీస్తులోనే మనమందరము కలుసుకోగలము, మరియు అక్కడే వాస్తవమైన, సత్యమైన సహవాసమును కలిగియుంటాము.

43 దేవుడు ఆదిలో, ఏదెను తోటలో, తాను మానవుడిని కలుసుకునే స్థలమును గురించి తన ప్రణాళిక వేసుకొనియున్నాడు, మరియు అది మేధస్సంబంధమైన అవగాహనపై ఆధారపడిలేదు; అది అట్లున్నయెడల, హవ్వ ఆయనయొక్క ప్రణాళికతో సరిగ్గా వరుసలో ఉన్నట్లే. ఎట్లనగా "నిశ్చయంగా, దేవుడు చేయడు," అన్నటువంటి సాతానుడియొక్క మేధస్సంబంధమైన ఆలోచనను ఆమె అంగీకరించినదని మనకు తెలుసు, అయితే దేవుడు తాను చేస్తాడని చెప్పాడు! మరియు కావున అటువంటప్పుడు ఆయన విమోచనా స్థలమును ఏర్పరచుకున్నాడు, మరియు అది రక్తము ద్వారాయైయున్నది, కానీ మేధస్సంబంధమైన ఆలోచన ద్వారా కాదు.

44 కావున మనం కేవలం వృధాగా పోరాడుతున్నాము, అయితే ప్రజలు అలా——అలా చేయుటకు ప్రయత్నిస్తారు అనేది——అది కేవలం మానవ స్వభావమైయున్నది. మనకు సమయమున్నట్లైతే, మనం దానిని అనేక ముక్కలుగా చేసి చూడవచ్చును, అయితే నాకు ఆ గుండీ వద్దు. కావున మనకు సాధ్యమైనంత సామాన్యంగా దానిని ఉంచుటకు మనం ప్రయత్నిద్దాము, "కారుతున్న తొట్లు." మరియు అది——అది ఖచ్చితంగా మరలా సంభవించినదని మనం కనుగొంటాము, మనము చేస్తున్న ప్రయత్నాలన్నిటి విషయంలో, అది సరిగ్గా మనము జీవించుచున్న మన కాలముయొక్క దృశ్యమైయున్నది.

45 మరియు కనీసం యేసుక్రీస్తు నామమును ఉచ్చరించినందుకు, దేవునియొక్క ఏ సేవకుడైనా, చేసే ప్రయత్నమును తక్కువ చేయుటలేదు. భయభక్తులతో గౌరవముగా ఆయన పేరును ఉచ్చరించినందుకైనా అతడు గౌరవించబడవలసి యున్నది. అయితే ఈ అంత్య దినములలో, భూమియందంతటా వ్యాపించిన ఆ గొప్ప సువార్తపరమైన పద్ధతులు, మరియు మొదలగునవన్నీ ఉండి కూడా, ఇంకనూ, మనము ప్రజలను యేసుక్రీస్తు యొక్క రక్తము క్రిందకు తీసుకొని వచ్చేంతవరకు మనము వారిని ఏకమనస్సు గలవారిగా చేయలేమని నేను అనుకుంటున్నాను. మనము సురక్షితంగా ఉండే ఒకే ఒక్క స్థలము అదేయైయున్నది.

46 కొద్ది కాలం క్రితమే, అక్కడ పైన తూర్పు ప్రాంతమునుండి, ఒకరు నాకు ఫోను చేసి, మరియు ఇట్లన్నారు, "సహోదరుడా బ్రెన్హామ్, నీవు——నీవు ఆరిజోనాకు తరలివెళ్ళి, మరియు సురక్షితముగా ఉండే ఒక——ఒక స్థలమును ఏర్పరచావని నేను వింటున్నాను." మరియు వర్తమానము ఏ విధంగా వచ్చినదో, మరి అలాస్కాలో ఏమి జరుగుతుందనియు, మరియు దిగువున కాలిఫోర్నియాగుండా అది ఎట్లుంటుందనియు ప్రభువు నాకు ఏ విధంగా చెప్పాడో మీకు తెలుసు, మరియు అది సరిగ్గా అట్లే జరిగినది. వారు ఇట్లన్నారు, "ఇప్పుడు, అది కంపించిపోతూ, మరియు అంతా ఆ విధంగా ఉంటే, మరి సురక్షితమైన చోటు ఎక్కడున్నది?"

47 నేను ఇట్లు చెప్పాను, “నాకు తెలిసినంతవరకు ఒకే ఒక్క సురక్షితమైన చోటు ఉన్నది. అది క్రీస్తులోనేయై యున్నది. క్రీస్తులో ఉన్నవారికి, అది...” నాకు తెలిసిన ఒకే ఒక్కటి అదేయైయున్నది.

48 ఇప్పుడు యిర్మియాను, “కన్నీటి ప్రవక్త,” అని కూడా అంటారు. మరియు ఎందుకనగా, ఈ ప్రవక్తను ఏడ్చేలాగా——లేదా దుఃఖపడేలాగా చేసినది, ఏమిటని, నేను నమ్ముచున్నానంటే, అతడు ఒక ప్రవక్తయైయుండి (మరియు ప్రభువుయొక్క వాక్యము అట్టివారి యొద్దకే వస్తుంది) మరియు ప్రజలు వారి ఆచారాలను వెంబడిస్తూ, మరియు తాము బాగానే ఉన్నారని తలంచుచుండగా, మరియు వారిని త్రిప్పుటకు ఏ మార్గము లేదని చూచుటవలనైయున్నది.

49 ఏలయనగా, వారు నేరుగా బహిష్కరణలోనికి వెళ్ళుచున్నారు, ఎందుకనగా మీరు ఎవరైనా గాని, మీరు ఏమైనా గాని, మీరు ఏమి విత్తుతారో దానినే కోస్తారని మనకు తెలుసు. మరియు ఒక దేశముగా మనము కోసియున్నాము, లేదా, లేదా, నాటియున్నాము, మరియు మనము కోయవలసియున్నాము. ప్రభువు చిత్తమైతే, రేపు మధ్యాహ్నమున, ప్రసవ నొప్పులు అనుదానిపై, నేను మాట్లాడతాను; మరియు మనం ఏమీ పొందకుండా దాటివెళ్ళలేము, అనేదాని గురించి నేను——నేను దానిలో ప్రస్తావిస్తాను. మనమేమి విత్తుతామో దానినే కోయవలసియున్నాము.

50 మరియు ఈనాడు మనము క్రైస్తవ్యమును వంకర చేసినదానితో, మరియు క్రైస్తవ్యమని పిలవ-బడే ఇటువంటి కార్యములలోనికి ప్రజలను వంకరచేసిన విషయముతో దేవుడు మనలను దాటివెళ్ళనిస్తే, సహోదరుడు మూర్ ఒకసారి చెప్పినట్లుగా, “ఆయన సొదొమ గొమొఱ్ఱాలను లేపి, మరియు వాటిని కాల్చివేసినందుకు క్షమాపణ చెప్పుటకు నైతికంగా బద్ధుడౌతాడు.” అది వాస్తవము, ఎందుకనగా దేవుడు ఇంకనూ న్యాయవంతుడైయున్నాడు. మరియు ఎక్కడైతే అన్యాయము ఉంటుందో అక్కడ; ప్రజలు ఏమి విత్తుతారో దానిని కోయునట్లు చేయుటకు ఆయనయొక్క పరిశుద్ధతకు మరియు ఆయనయొక్క వాక్యమునకు అది——అది తగియున్నది, మరియు మనము దానిని చేయవలసియున్నాము.

51 ఇప్పుడు గమనించండి వారు, జీవజలముల ఊటయైన ఆయనను విడిచిపెట్టి, మరియు తమకొరకు తొట్లను తొలిపించుకున్నారు.

52 ఇప్పుడు ఒక తొట్టి అంటే ఏమిటో అర్థంకాని ఎవరైనా ఇక్కడ ఉండవచ్చును. ఒక తొట్టి అనేది మానవుడిచేత-చేయబడినదై ఊటయొక్క స్థానమును తీసుకొనుటకు ప్రయత్నించే ఒక గాబుయై యున్నది. అది ఎవరో ఒకరు త్రవ్వినట్టిదైయున్నది. మరి ఒక తొట్టి అంటే ఏమిటో ఎంతమందికి తెలుసు? మంచిది. సరే, చాలా మంది గ్రామ ప్రజలు ఈ ఉదయం ఇక్కడున్నారు. కావున వారు...ఆ స్థలములో ఉండిన ఒక పాత తొట్టి, అది చూడటానికి ఎలా ఉండేదో నాకు జ్ఞాపకమున్నది, మరియు దానినుండి నీళ్ళు త్రాగుటకు నేను ఎప్పుడూ భయపడేవాణ్ణి. అది మానవుడిచేత-చేయబడిన ఒక——ఒక గాబుయై యున్నది. మరియు అది ఎన్నడూ ఆధారపడదగినది కాదు. మీరు ఒక తొట్టిపై ఆధారపడలేరు.

53 ఇప్పుడు మానవుడు చేసే ఏదైనా సాధారణంగా అంత మంచిగా ఉండదు. అయితే ప్రభువు కాలమును దాని——దాని క్రమ——దాని క్రమములో

ఉంచియుండగా, మరి భూమి తిరగడము; ప్రతి సంవత్సరము, అది గడిచిన ప్రతిసారి, ప్రతి రోజు, ప్రతి గంట, మరియు సూర్యుడు అస్తమించడం, మరి అది ఎన్నడూ విఫలమవ్వదు. కానీ మనం తీసుకోగలిగే అత్యంత ఉత్తమమైన గడియారాలు, ఒక నెల గడువులోనే అనేకసార్లు ఆగిపోతాయి, అందులో సందేహమే లేదు. అయితే, మీరు చూడండి, దేవుడు చేసే ప్రతీది పరిపూర్ణమైనది, మరియు మానవుడు చేసేది పరిపూర్ణమైనది కాదు. కావున మీరు పరిపూర్ణమైనది కలిగియుండగలిగినప్పుడు, మానవుడు చేసేదానిని ఎందుకు స్వీకరించాలి?

54 పెంతెకొస్తు ప్రజలమైన మన విషయమై నేనెల్లప్పుడు దానిని చెప్పాను. చూడండి, మనకు తెలుసు, మరియు మనము—మనము, దేవుని క్రమముయొక్క వరుసను తప్పియుండలేదు, మనము అట్లు నమ్మడంలేదు; అయితే మన మధ్యన వేరొకరిని అనుకరించడానికి ప్రయత్నించేవారు ఉన్నారని కూడా మనకు తెలుసు. అది కేవలం మానవత్వము. వారు దానిని చేయడానికి ప్రయత్నిస్తారు. "ఒకడు, 'నేను పౌలువాడను,' 'నేను సీలవాడను,'" మరియు మొదలైన వారమని అంటూ, బైబిలులో వారు దానిని చేసారు. అయితే వారు—వారు ఇంకెవరో చేసినదానిని లేదా చేస్తున్నదానిని అనుకరించుటకు ప్రయత్నిస్తారు.

55 అయితే ఆకాశమంతయూ, నిజమైన విషయముతో నిండియుండగా, "వాగ్దానము మీకును మీ పిల్లలకును అయ్యుండగా" మీరెందుకని ఒక తప్పుడు అనుకరణను అంగీకరిస్తారు? భిన్నమైన ఒకదానిని మనమెందుకు అంగీకరిస్తాము? బైబిలు గ్రంథము దేవునియొక్క సంకరములేని వాక్యమైయుండగా, మనము ఒక మతాచారమునో లేదా ఒక సిద్ధాంతమునో ఎందుకని తీసుకుంటాము? ప్రకటన 22:18 లో "ఎవడైనను దీనినుండి ఒక్క మాటను తీసివేసినా, లేదా దీనికి ఒక్క మాటను కలిపినా, జీవగ్రంథములో నుండి వాని పేరు కొట్టివేయబడును," అని ప్రభువైన యేసు చెప్పియుండగా, దానికి కలుపడానికైనా లేదా దానినుండి తీసివేయడానికైనా మనమెందుకు ప్రయత్నిస్తాము?

56 దేవుడు మొట్టమొదట మానవ జాతిని భూమిమీద...ఉంచినప్పుడు, వారు ఆయన వాక్యము ద్వారా బ్రతుకుతారని ఆయన వారితో చెప్పాడు. ఇప్పుడు దేవునియొక్క వాక్యము ఒక గొలుసు వంటిది, మీరు దానితో పాతాళమును దాటి వెళ్తున్నారు; మరియు ఒక గొలుసు దానియొక్క బలహీనమైన కొక్కెము వద్దనే బలమైనదిగా ఉంటుంది, మరియు మనము దానిలో ప్రతీ మాటను గైకొనాలని దేవుడు కోరుచున్నాడు. ఇప్పుడు అది బైబిలు గ్రంథములోని ప్రారంభములోయై యున్నది; కేవలం ఒక్క మాటను వినకపోవడం, మానవ జాతిని మరణమనే అంధకారంలోనికి నెట్టివేసినది.

57 యేసు బైబిలు గ్రంథమునకు మధ్యలో వచ్చాడు, మరియు ఆయన ఇట్లు చెప్పాడు, "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, ప్రతి మాటవలన బ్రతుకును." కేవలం మాటలలోని భాగమువలన కాదు, లేదా వందలో తొంభై-తొమ్మిదింటి వలన కాదు; కానీ ఆదాము హవ్వలకు లాగానే, ప్రతీ మాటవలనైయున్నది.

58 మరియు బైబిలు గ్రంథముయొక్క చివరి భాగములో, ప్రకటన 22:18 లో, ఆయన ఇట్లు చెప్పాడు, “ఎవడైనను దీనినుండి ఒక్క మాటను తీసివేసినా, లేదా దీనికి ఒక్క మాటను కలిపినా!”

59 కావున ఇది దీనిని గూర్చిన దేవునియొక్క స్వంత ఆలోచన అయ్యుండగా, మనము ఈ సంగతులను గూర్చి ఇంకెవరో ఆలోచలను దీనిలో జొప్పించవలసిన అవసరమేమిటి? ఆయన చెప్పినదానినే మనం తీసుకోవలసియున్నాము. ఇంకా ఈ విధంగా కూడా వ్రాయబడినది, “ప్రతి మనుష్యుని మాట అబద్ధమే, కానీ నా వాక్యమే సత్యము.”

60 ఈ ప్రవక్తతో విషయం అదేయైయున్నది. యిర్మీయా దినములలో, అతడొక ప్రవక్తయైయున్నాడు, అతడు ప్రభువుయొక్క వాక్యము కలిగియున్నాడు. మరియు ఇతడు దానిలో దేనినో జొప్పించుటకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు, అది ఆధారపడదగినది కాదు. మరియు ఇప్పుడు నేను ఈ గాబులను దేవుని అసలైన వాక్యముయొక్క స్థానమును తీసుకొనునట్లు, మనము స్వీకరించడానికి ప్రయత్నించిన ఈ పద్ధతులతో పోల్చుతున్నాను.

61 ఏలయనగా, ఏదియు దాని స్థానమును తీసుకోలేదు. అది దేవుడైయున్నాడు. “ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను.” మరియు హెబ్రీ 13:8, ఇట్లు చెప్పుచున్నది, “ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు.” మనమెలా దానినుండి తొలగిపోగలము? అది తప్పక సత్యమైయుండవలసి యున్నది. ఆయన ఒక్కటే రీతిగా ఉన్నాడు. ప్రతి నియమములోను ఆయన ఒక్కటే రీతిగా ఉన్నాడు.

62 ఆ కారణము చేతనే మీరు, బాప్టిస్టులు మరియు మెథడిస్టులు, కాథలిక్కులు మరియు ప్రెస్బిటేరియన్లు, మరియు మొదలగువారైన మీరు, ఆ సన్నిధిని ఆనందిస్తున్నారు. మీలోపల, ఎక్కడో, మీరు దేవుడిని అంగీకరించారు. బహుశా ఏదో ఒక సమయంలో ఒక మేధస్సంబంధమైన విధానంలో, బహుశా మీరు దేవుని శక్తిని అనుభూతి చెందియుండవచ్చును, మరియు మీరు ఒక దేవుని సేవకుడైయున్నారు; అయితే మీరు నిజంగా దేవునిలోనికి వచ్చి మరియు, దేవుని కుమారునిగా లేదా కుమార్తెగా, ఆయనలో మీ స్థానమును గుర్తించగలిగినప్పుడు, అదియే మీరు కలిగియుండాలని దేవుడు కోరిన, ఆ గొప్ప ఉత్తేజమును మీకు తీసుకొనివస్తుంది.

63 ఇప్పుడు పరిశుద్ధ మార్కు, 16వ అధ్యాయములో మనము ఇట్లు గమనిస్తాము, “మీరు సర్వలోకమునకు వెళ్ళి, మరియు——మరియు——మరియు నేర్పించండి,” అని యేసు చెప్పలేదు. ఆయన ఇట్లు చెప్పాడు, “వెళ్ళి సువార్తను ప్రకటించండి.” సువార్తను ప్రకటించడం, అనగా, పరిశుద్ధాత్మయొక్క శక్తిని వాస్తవంగా ప్రదర్శించడమైయున్నది! “మీరు సర్వలోకమునకు వెళ్ళి, మరియు పరిశుద్ధాత్మయొక్క శక్తిని ప్రదర్శించండి.”

64 ఇండియాలో, బొంబాయిలో జరిగిన నాయొక్క-‐-కూటమునకు స్పాన్సర్ చేసినవారిలో ఒకడైన, ఒక సహోదరునితో మాట్లాడుచున్నాను, దిగువున దక్షిణాఫ్రికాలో మరియు ఇతర ప్రాంతాలలో, ఆ మిషనరీలు అది అక్షరార్థంగాను

లేదా ఒక మేధస్సంబంధమైన ఆలోచనగాను ఉన్నదని బోధించారు. అయితే ఒక రోజు కూటములో, పరిశుద్ధాత్మ, తానే దిగివచ్చి, మరియు ఒక్క బలిపీఠపు పిలుపుతోనే ముప్పై వేలమంది అనాగరిక స్థానికులను రక్షించినప్పుడు, మరియు సరిగ్గా వారు నిలుచున్న అదే నేలపైన అది జరిగినది. స్త్రీలు, వారు ఈ లోకములోనికి వచ్చినప్పుడు ఎంత దిగంబరముగా ఉన్నారో దాదాపు అంతే దిగంబరముగా అక్కడ నిలబడియున్నారు, మరియు క్రీస్తును స్వీకరించుటకు వారు తమ చేతులనెత్తిన అదే క్షణములో...

65 మరియు పరిశుద్ధాత్మ ఆ స్థలముపై కుమ్మరించబడి మరియు చక్రాల కుర్చీలు మరియు మంచాలు మరియు తోపుడు మంచాలలోనుండి, ఒకే సమయములో, ఇరవై-ఐదు వేలమంది ప్రజలను స్వస్థపరిచాడు. ఆ మరుసటి రోజు, పట్టణపు మేయరు, బరువుతో నిండిపోయి వీధిగుండా వెళ్తున్న ఈ వ్యానులను నాకు చూపించాడు.

66 వారు దిగంబరులుగా ఉన్నారని ఎరుగకయుండి, ఆ స్త్రీలు, దిగంబరులుగా అక్కడ నిలబడియున్నారు. కానీ పరిశుద్ధాత్మ వారిని తాకిన వెంటనే, వారి పురుషుల వద్దనుండి దూరంగా వెళ్ళిపోవుటకు వారు తమ చేతులను ముడుచుకున్నారు.

67 మరియు అమెరికాలో ఉన్న మనము మనల్ని మనము ఒక క్రైస్తవ దేశమని చెప్పుకుంటూ, మరియు దేవుని సన్నిధిలో, ప్రతీ సంవత్సరము, మన స్త్రీలు, ఏ విధంగా ఇంకా ఎక్కువగా వస్త్రములు తీసివేస్తున్నారని నేను ఆశ్చర్యపోవుచున్నాను. మరి మీరు మరింత ఎక్కువ ధరించవలసియున్నారు. మరియు క్రీస్తును మీరు ఎంత ఎక్కువగా ధరించుకుంటారో, మీ స్వంత స్థితుల గురించి అంత ఎక్కువ స్పృహను కలిగియుంటారు. కొన్నిసార్లు వీధుల్లో ప్రజలు ప్రవర్తించే తీరును నేను చూసినప్పుడు, అది అసలు సరియైన మానసిక స్థితియేనా అని నేను ఆశ్చర్యపోతుంటాను. వారు అలా చేస్తున్నప్పుడు వారేమి చేస్తున్నారో వారు గ్రహించడంలేదు అన్నట్లు, అగుపించుచున్నది, వారు నరకములోనికి ఆత్మలు పంపించడానికి, తమనుతాము అపవాదియొక్క ఎరగా మార్చుకొనుచున్నారు. అది నిజము. అయితే లోకము యిర్మీయా దినములలో ఉన్నట్లుగా భ్రష్టత్వంతో నిండియున్నది.

68 ఇప్పుడు తిరిగి తొట్టియొద్దకు వద్దాము. ఇప్పుడు, ఈ తొట్టిపైన ఆధారపడలేము ఎందుకనగా దానికదే నింపుకోలేదు. మరియు దానినది నింపుకొనుటకు అది స్థానిక వర్షాలపై ఆధారపడవలసియున్నది, స్థానిక వర్షాల మీద లేదా స్థానిక ఉజ్జీవాల మీద ఆధారపడవలసియున్నది, అది నింపబడుటకు, ఇక్కడ ఒక చిన్న ఉజ్జీవమును మరియు అక్కడ ఒక చిన్న ఉజ్జీవమును కలిగియుండవలసియున్నది. కావున దానిపై ఆధారపడలేము. అది దానినది నింపుకోలేదు. అది దానికదే, కొరతను కలిగియుంటుంది. అది దానిని చేయలేదు. మరియు దానిని నింపుటకు, అది వర్షాలపై ఆధారపడవలసియున్నది.

69 అలాగైతే అది——అది, ఆ తొట్టి దానియొక్క వర్షమును, దానియొక్క నీరును ఎక్కడనుండి పొందుకుంటుందో మనం గమనిద్దాం. ఎక్కడైతే గాలిదుమ్ము చెత్తంతటినీ కూర్చుతుందో, అటువంటి పశులపాకల పైనుండి, షెడ్ల పైనుండి అది వస్తుంది, అది నేరుగా వర్షంతో కలిసిపోయి, మరియు నేరుగా ఆ తొట్టిలోనికి,

మానవుడు-తయారు చేసిన ఒక గాబులోనికి పారుతుంది. అది దాదాపు ఒక మురికి కాలువవలె మారుతుంది. మరియు పశువులు ఉండేటటువంటి ఆ పాక మీదనుండి చెత్తను, పశులపాకలోని ఆ దుర్వాసనను, మరియు మొదలగువాటిని అది కొట్టుకొనివచ్చి, మరియు స్థిరపడుతుంది. మరియు గాలి ఆ దుమ్మును మరియు అటువంటివాటిని ఆ——ఆ పాకపైకి ఎగరగొడుతుంది, పిదప ఆ స్థానిక వర్షాలు, ఆ వర్షం కురిసి, మరియు నేరుగా దానిపైనుండి కడిగివేస్తుంది.

70 మరియు పిదప ఆ నీళ్ళు మానవుడిచేత-తయారు చేయబడిన ఒక గాడిలో మానవుడిచేత-తయారు చేయబడిన ఒక గొట్టంలోనుండి, మానవుడిచేత-తయారు చేయబడిన ఒక తొట్టిలోనికి వస్తాయి. మరియు అవి అక్కడికి వచ్చినప్పుడు, అవి మురికిగా ఉంటాయి, ఎంత మురికిగా అవుతాయంటే మీరు దానిమీద ఒక వడగట్టే జల్లడి వంటి గుడ్డను పెట్టవలసి యుంటుంది, లేదంటే మీరు వాటిని త్రాగాలేరు. ఇప్పుడు, చూడండి, అవి పైకప్పునుండి కారి, మనుష్యులు-తయారుచేసిన ఒక గాడిలోనుండి, మనుష్యులు-తయారుచేసిన ఒక గొట్టం ద్వారా, మనుష్యులు-తయారుచేసిన ఒక తొట్టిలోనికి వస్తాయి. మరియు పిదప దానిపైన మనుష్యులు-తయారుచేసిన వడగట్టే జల్లెడను కలిగియుంటుంది, పురుగులు మరియు మొదలగునవి దానిలో పడకుండా ఉంచుటకైయున్నది.

71 ఇప్పుడు, వీటిలో, మానవునిచేత-తయారు చేయబడిన ఈ సంఘశా-. . ., లేదా, తొట్టిలో ఆ నీరు, కొన్నిరోజులు ఉన్న తర్వాత, మనము ఇట్లు గమనిస్తాము. నన్ను మన్నించండి. నన్ను మన్నించండి. సరి. అది——అది కొట్టుకొని వచ్చిన తరువాత, అన్ని రకములైన వేదాంతములు మరియు అటువంటివి దానిలోనికి కొట్టుకొని వచ్చిన తరువాత; ఇప్పుడు అది అందులో కొన్ని రోజులు ఉన్న తరువాత, అది కదలకుండా మురికిగా మారిపోతుందని, మనము కనుగొంటాము.

72 మరియు ఎవరికైనా తెలుసు, సంఘ చరిత్రలో, దేవుడు దేనినైనా పంపినప్పుడు, ఒక వర్తమానమును పంపినప్పుడు, మరియు అది దేవుని నుండి తాజాగా ఉంటుంది, పిదప ఆ——ఆ స్థాపకుని జీవము (లేదా అది ఏదైతే అది, మీరు అతణ్ణి ఒక సంస్కర్త అని పిలుస్తారు, లేదా మీరు దానిని ఏమని పిలువగోరితే అది), అతని మరణము తరువాత, అప్పుడు వారు ఒక వ్యవస్థను తయారు చేస్తారు మరియు వారు ఒక సంస్థను తయారు చేస్తారు. మరియు వారు దానినుండి ఒక సంస్థను తయారు చేసిన వెంటనే, సరిగ్గా అక్కడే అది మరణమౌతుంది. అది మరలా మరెన్నడూ లేవదు. వెనుక, ఆ వెనుక, ప్రతిసారి అది అట్లు జరిగినది.

73 ఇక్కడ కూర్చొనియున్న క్యాథలిక్ యాజకుణ్ణి గౌరవిస్తూ చెప్పుచున్నాను; దేవుడు సంఘాన్ని సంస్థగా చేసినప్పుడు. . .లేదా, దానిని సంస్థగా చేయడం కాదు, దేవుడు ఎన్నడూ ఒక సంఘమును సంస్థగా చేయలేదు. ఆ రకమైన వ్యాపారంలో ఆయన లేడు. ఆయన జన్మలో ఉన్నాడు, సంస్థలో కాదు. కావున, అక్కడ పెంతెకొస్తు దినమున దేవుడు సంఘమును ప్రారంభించాడు. మరియు పిదప చివరకు రోమాలో, నైసియా వద్ద, వారు దానిని సంస్థగా చేశారు, మరియు అక్కడే అది దాని శక్తిని కోల్పోయినది.

74 పిదప మనం లూథరన్ దిద్దుబాటు యొద్దకు వచ్చాము, మరియు అది గొప్ప విషయమైయున్నది. దేవునియొక్క వాక్యము ఇవ్వబడినది. “నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును.” మరియు వారట్లు చేసినప్పుడు, అందరూ కలిసి, వారంతా కలిసి, దానిని తీసుకొని మరియు ముందుకు కొనసాగడానికి బదులు, వారు తమనుతాము ఈ గుంపు నుండి వేరుచేసుకొనుచు, ఒక లూథరను సంఘమును తయారు చేశారు, మరియు పిదప అది చనిపోయినది.

75 ఆ తరువాత శుద్ధీకరణతో, కృపయొక్క రెండవ కార్యపు వర్తమానముతో, దేవుడు జాన్ వెస్లీని లేపాడు, మరియు అది ఒక అద్భుతకరమైన విషయమైయున్నది. అయితే వెస్లీ మరియు ఆస్బరీ తరువాత, వారు దానిని సంస్థగా చేశారు, అది చనిపోయినది.

76 పిదప వరములయొక్క పునరుద్ధరణతో పెంతెకొస్తులు వచ్చారు. వారు బాగానే ఉన్నారు, ఏమి జరిగినది? దానిని సంస్థగా చేశారు మరియు అది చనిపోయినది. ఖచ్చితంగా అలాగే జరిగినది.

77 ఇప్పుడు వీటన్నిటి మధ్య, ఆ తరములన్నిటిలో నుండి దేవుడు ఇంకా ఒక శేషమును బయటకు పిలుచుచున్నాడు. నిశ్చయంగా ఆయన దానిని చేస్తున్నాడు. మరియు ఇది మనము బయటకు వచ్చుటకు, ఏకముగా కూడివచ్చుటకు సమయమైయున్నది. మరియు నేను అనుకునేది అదేయైయున్నది, ఈ గోడలను పడగొట్టి మరియు, “మనలో ఎటువంటి భేదము లేదు, మనము ఒక సంస్థ క్రింద కాదు గాని, ఒక్క మూలపాఠము క్రింద కూడి వచ్చి దేవుడిని ఆరాధించుదాము.” అని చెప్పడంలో, సంపూర్ణ సువార్త వ్యాపారవేత్తలు ఒక పెద్ద పాత్రను పోషించారని నేను అనుకుంటున్నాను. అది ఒక సంస్థయైయున్నట్లైతే, సరిగ్గా ఇప్పుడే నేను ఈ వేదిక దిగి వెళ్ళిపోతాను. దానితో నాకు ఎటువంటి సంబంధము లేదు.

78 అదేమిటంటే, అది ఒక సహవాసమై యుండవలసియున్నది, మరియు ఏదో ఒక మతబోధయొక్క సహవాసము కాదు, అయితే ఆయనయొక్క పునరుత్థానపు శక్తి ద్వారా, క్రీస్తులో సహవాసమై యుండవలసియున్నది. జీవమును తీసుకొనివచ్చేది అదేయైయున్నది, అదియే జన్మను తీసుకొనివస్తుంది.

79 మరియు జన్మ జరుగుటకు ముందు, జన్మకు ముందు మరణం ఉండవలసియున్నదని మనము గ్రహిస్తున్నాము. అది ఏ విధమైన జన్మ అనేది నేను లెక్క చేయను మరియు జన్మ అనేది ఒక గందరగోళమైయున్నది. అది పందుల దొడ్డిలోనైనా, లేదా——లేదా ఏదైనప్పటికినీ, అది ఒక గందరగోళమైయున్నది. మరియు క్రొత్త జన్మ కూడా అలాగే ఉన్నది, సాధారణంగా మీరు చేస్తారని మీరు అనుకోనటువంటి క్రియలను అది మీచేత చేపిస్తుంది. అయితే మీకు మీరు చనిపోవుటకు సిద్ధంగా ఉన్నప్పుడు, అప్పుడు మీరు తిరిగి జన్మించియున్నారు, క్రీస్తుయేసులో ఒక నూతన సృష్టియైయున్నారు, అప్పుడు కార్యములు తెరువబడి, మరియు జీవితము మీకు ఒక నూతనమైన దృశ్యముగా మారుతుంది, ఎందుకనగా మీరు యేసుక్రీస్తు యొక్క వ్యక్తిని స్వీకరించారు గాని, ఏదో ఒక సిద్ధాంతమునో లేదా ఏదో ఒక మతపద్ధతినో కాదు.

80 లేదా, చివరకు వ్రాయబడిన వాక్యమైనా సరే, అది పరిశుద్ధాత్మచేత పురిగొల్పబడవలసి యున్నది. మీరెంత మతసిద్ధాంతమును కలిగియున్నా,

అది చచ్చినదిగా అక్కడ పడియున్నది. నేను చేతినిండా గోధుమలను కలిగియుండవచ్చును; అయితే అది ఎక్కడైతే పురిగొల్పబడుతుందో ఆ ప్రక్రియలోనికి వెళ్ళేంతవరకు, ఆ గోధుమ ఎన్నడూ బ్రతుకదు. మరియు మీరు ఒక డాక్టర్ పట్టాను, పిహెచ్ ను., ఎల్.ఎల్ ను., మీరు కోరుకునే దేనినైనను కలిగియుండవచ్చును; అయితే పరిశుద్ధాత్మ దానిపైకి వచ్చి మరియు దేవునితో ఒక వ్యక్తిగత అనుభవము లాగా, దానిని మీకు పురిగొల్పనంతవరకు, ఆ గోధుమ ఏ మేలు చేయదు. మీరు నేర్చుకున్నది వృథా అయిపోతుంది.

81 గతరాత్రి ఇక్కడ ఈ ఇంగ్లాండు వ్యక్తి చెప్పినట్లుగా ఉన్నది, దాని గురించి నేనెంతో ఆశ్చర్యపోయాను. పౌలు వలె, క్రీస్తును కనుగొనుటకు, అతడు నేర్చుకున్న దానంతటినీ, అతడు ఎరిగియున్న దానంతటినీ మర్చిపోవాల్సి వచ్చినది, తాను చేయనని అనుకున్న సంగతులను చేయవలసివచ్చినది.

82 అయితే దేవుడు చేసే విధానము అదేయైయున్నది, మనయొక్క విద్యా పద్ధతులలో ఆయన మనల్ని చిన్నబుచ్చుతాడు. అవివేకాన్ని నేను సమర్ధించడం కాదుగాని, నేను మీకు వ్యత్యాసాన్ని చెప్పుటకు ప్రయత్నిస్తున్నాను. విద్య ఎన్నడూ జీవమును తీసుకొనిరాదు. జీవమును తెచ్చుటకు దేవునియొక్క ఆత్మ కావలసియున్నది, మరియు ఆ జీవము కేవలం మేధస్సంబంధమైన ఉజ్జీవము నుండి రాకూడదు. అది బైబిలు గ్రంథము నుండి, వాక్యపు ఉజ్జీవము నుండి రావలసియున్నది, మరియు ఆ వాక్యము నిన్నా, నేడు, నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నది. మరియు ఈ దినమున అది కుమ్మరించబడి, మరియు పురిగొల్పినప్పుడు, అపొస్తలుల కార్యములు 2 లో వచ్చిన అవే ఫలితాలను మీరు పొందుకుంటారు. ఖచ్చితంగా. అది ఎల్లప్పుడూ అట్లుండినది, మరియు అది ఎల్లప్పుడూ అలాగే ఉంటుంది, ఎందుకనగా ఆ వాతావరణమును నియంత్రించేది దేవునియొక్క ఆత్మయైయున్నది.

83 కార్యములు చేయుటకు వాతావరణం అవసరమైయున్నది. ఆ కారణముచేతనే, "మీ పిల్లలను ఇక్కడికి తీసుకొనిరండి" అని పురుషులైన మీకు ఎల్లప్పుడూ బోధించబడుచున్నది. మంచిది, నిశ్చయంగా అది వాస్తవము. కొద్ది నిమిషాల క్రితం, నా కుమార్తె రిబ్కా వచ్చి కూర్చోవడాన్ని చూసినందుకు నేను సంతోషించాను. నేను ఒక స్త్రీవైపు చూసి కనుసైగ చేయుటను మీలో కొందరు చూశారు, ఆమె నా కుమార్తెయైయున్నది, కావున ఆమె లోపలికి వచ్చి మరియు కూర్చున్నది. ఆమె ఆత్మబాప్తిస్మము పొందుకోవాలని నేను కోరుచున్నాను, మరియు అందునిమిత్తమే ఆమె ఇక్కడ కూటములో ఉన్నది. దానియొక్క ఉద్దేశ్యము అదేయైయున్నది. దానికి వాతావరణము అవసరమైయున్నది.

84 వృద్ధుడైన డాక్టర్ బోస్ వర్త్ ఇట్లు చెప్తుండేవాడు, "మీరు ఒక కోడి గుడ్డును తీసుకొని మరియు దానిని ఒక కుక్కపిల్ల క్రింద పెట్టవచ్చు, అది కోడిపిల్లను ఇస్తుంది." ఎందుకని? ఎందుకనగా అది ఒక కోడి గుడ్డుయైయున్నది మరియు దానికి సరియైన వాతావరణము దొరికినది.

85 నీవు ఒక మెథడిస్టువా, బాప్టిస్టువా, ప్రెస్బిటేరియనువా అన్నది నాకు అనవసరం; సరియైన వాతావరణములో, అది క్రొత్తగా జన్మించిన దేవుని కుమారిడిని ఉత్పత్తి చేస్తుంది. మీరు ఎటువంటి సంఘుశాఖ బిరుదును కలిగియున్నా గాని, దానిని చేసేది ఆ వాతావరణమేయై యున్నది.

86 గతంలో పశువులను మేపుతుండేవాణ్ణి. మేము వాటిని అడవిలోనికి తోలుకొని వెళ్ళినప్పుడు, దిగువున ఆ—ఆ పశుపాలన క్షేత్రములలోని మేతభూముల నుండి తీసుకొనివెళ్ళి, మరియు వాటిని అడవిలో వదిలినప్పుడు నేను ఆ కాపలదారుడిని గమనించాను. అతడు అక్కడ నిలబడి మరియు కంచెవద్ద, అవి ఆ గేటులోనుండి వెళ్తుండగా గమనిస్తుండేవాడు. అతడు ఎన్నడూ ఆ బ్రాండ్ల పట్ల అంతగా శ్రద్ధ చూపలేదు, ఎందుకనగా దానిగుండా అన్ని రకములైన బ్రాండ్లు వెళ్ళినవి. అయితే అతడు గమనించిన ఒక్క విషయము మాత్రం ఉన్నది, అది రక్తపు గుర్తుయైయున్నది. అది సంకరములేని హియర్ ఫోర్డ్ జాతి కావలసియున్నది లేదా అది ఆ అడవిలోనికి వెళ్ళడానికి వీలుపడదు, ఎందుకనగా హియర్ ఫోర్డ్ సంస్థయే ఆ అడవిని పెంచుతున్నది. అది ఒక రక్తపు గుర్తును కలిగియుండవలసియున్నది, జాతిని స్వచ్ఛముగా ఉంచుటకైయున్నది.

87 మరియు తీర్పు దినమున అది ఆ విధంగానే ఉంటుందని నేను అనుకుంటున్నాను. నేను మెథడిస్టునా, బ్యాప్టిస్టునా, పెంతెకొస్తునా, లేదా ప్రెస్బిటేరియనా అని ఆయన నన్ను అడుగబోవడంలేదు, కానీ ఆయన రక్తపు గురుతు కొరకు చూడబోవుచున్నాడు. "నేను రక్తమును చూసిన్నప్పుడు, నేను నిన్ను దాటిపోవుదును." అదీ విషయం.

88 కావున ఈ తొట్లు, అవి కొద్దిసేపు అట్లున్న తరువాత, అవి...కదలకుండా మురికిగా అయిపోతాయి మరియు వాటివలన ఏ ఉపయోగం ఉండదు. మరియు పిదప అది, ఇంకా, కప్పలకు మరియు బల్లులకు మరియు పాములకు మరియు పురుగులకు మరియు క్రిములకు, మరియు ఇంకే-మిటి అటువంటివాటన్నిటికి నిలయముగా మారుతుంది, ఎందువలనంటే మురికి స్థితిలో ఉన్నదే దానిలోనికి నెట్టివేయబడినది. ఒక పశులపాకయొక్క పైకప్పు మీదనుండి, లేదా పశులపాకకు దగ్గర్లోనున్న, ఒక ఇంటి పైకప్పునుండి, లేదా చెత్త ఉండే ఎక్కడనుండియైనా కొట్టుకొని వస్తుండగా, ఈ తొట్టిలోనికి ఎటువంటి పురుగులు మరియు ఎటువంటి క్రిములు, మరియు ఎటువంటివన్నీ కొట్టుకొనివస్తాయో మీరు ఊహించగలరా?

89 ఇపుడు, మనుష్యుల-చేత తయారు చేయబడిన ఎటువంటి పద్ధతికైనను అది ఒక పరిపూర్ణమైన ఉదాహరణయైయున్నది. అతడు ఆరంభమునుండే, ఓడిపోయినవాడై యున్నాడు. ఆ కారణంచేతనే అతనికి ఒక రక్షకుడు అవసరమైయున్నాడు. అతడు తనను తాను రక్షించుకోలేడు, దానికై అతడు ఏమియు చేయలేడు. ఆరంభములోనే, అతడు తప్పిపోయాడు. అతడు పాపిగా, లోకంలో జన్మించాడు, అబద్ధములాడుచు లోకములోనికి వచ్చాడు. ప్రారంభంలోనే, అతడు ఒక అబద్ధికుడు, కావున అతడు తన కొరకు తాను దేనినైనా అసలు ఎలా చేసుకోగలడు? పరిశుద్ధుడైన మనుష్యుడు ఎలా కాగలడు?

90 పరిశుద్ధుడు ఎవ్వరునూ లేరు. ఏ పరిశుద్ధ సంఘము లేదు. అది పరిశుద్ధాత్మయైయున్నది! ఒక పరిశుద్ధ సంఘము కాదు, పరిశుద్ధ ప్రజలు కారు; అది ప్రజల మధ్యనున్న పరిశుద్ధాత్మయైయున్నది, అది అదేయైయున్నది. ఆమేన్. పేతురు మరియు వారు నిలబడినది పరిశుద్ధ పర్వతము కాదు; పర్వతము పరిశుద్ధమైనది కాదు. అయితే పరిశుద్ధమైన దేవుడు, ఆ పర్వతము మీద ఉండటమే, దానిని పరిశుద్ధమైనదిగా మార్చినది. ఒక పరిశుద్ధుడైన వ్యక్తి కాదు; ఆ వ్యక్తిలో పనిచేయుచున్న పరిశుద్ధాత్మాయే, వానిని పరిశుద్ధునిగా చేస్తుంది.

వ్యక్తి కాదు; కానీ పరిశుద్ధాత్మయొక్క వ్యక్తి! అది మనుష్యుడు కాదు; ఎందుకనగా అతడు, "పాపములో పుట్టి, అతిక్రమములో రూపుదాల్చి, అబద్ధాలు పలుకుచు లోకములోనికి వచ్చినట్టి," ఒక మానవుడు మాత్రమే.

91 మానవుడిచేత-చేయబడిన ఏ పద్ధతియైనా అతణ్ణి సరిగ్గా అందులోనే ఉంచుతుంది. జ్ఞానుకలకు, జ్ఞానయుక్తమైన కన్నులకు, "నేను సంఘమునకు చెందినవాడను, నా పేరు పుస్తకములో ఉన్నది. నేను దీనిని చేశాను. నా తండ్రి *ఈ*యన, మరియు మొదలగునవి" అని అనుకునేవారికి ఆయన దానిని మరుగు చేస్తాడు. వినడానికి అది బాగానే ఉన్నది; మరి, దానికి, దానికి వ్యతిరిక్తముగా చెప్పడానికి ఏమియు లేదు. మరి అయినను, స్నేహితుడా, యేసు ఇట్లు చెప్పాడు, "ఒకడు తిరిగి జన్మించితేగాని, అతడు కనీసం చూడలేడు," చూడ*టం* అనేది, అక్కడ, అతడు అతని కళ్ళతో చూస్తాడు అనే అర్థం కాదు, కానీ, "పరలోక రాజ్యమును *గ్రహించ*డమైయున్నది." మీరు దానిలో జన్మించేవరకు!

92 ఈ బాప్టిస్టు సువార్తికుడు, అక్కడ నిలబడి ఆ వ్యక్తి ఏ విధంగా దానిని విమర్శించి మరియు దానిని ఎగతాళి చేసాడు? చూడండి, దానిని స్వీకరించుటకు అతనిలో ఏమియు లేదు; అయితే దేవుడే దానిని చేయాల్సివచ్చినది, చూడండి. దేవుడు అతనికి పరిశుద్ధాత్మను అనుగ్రహించాడు. ఇది వేషధారణ కాదని, ఇది వాక్యమైయున్నదని ఆయన ప్రత్యక్షపరిచాడు. అతడు కేవలం ఒక పాఠశాల ఆలోచననుండియే దానిని విన్నాడు, మరియు వారు దేవునియొక్క ఆ—ఆ ఆశీర్వాదములన్నిటినీ తీసుకొని మరియు గతించిపోయిన ఒక దినములో వాటిని ఉంచుటకు ప్రయత్నిస్తారు.

93 ఈ మధ్యనే ఇక్కడ, ఒక యౌవనస్తుడైన బాప్టిస్టు బోధకుడు, మరి ఈ ఉదయం సరిగ్గా ఇక్కడ కూర్చొనియున్నాడు; మరియు అతడు నా దగ్గరకు వచ్చి, అతడు ఇట్లన్నాడు, "బ్రెన్హామ్ సోదరుడా, నీవు చేస్తున్నదానిలో తప్పైయున్న విషయము ఒకటున్నది."

నేను ఇట్లన్నాను, "నాకు సహాయము చేయుము."

94 మరియు అతడు ఇట్లన్నాడు, "నీవు, నీవు యథార్థవంతుడవని మరియు ఒక మంచి వ్యక్తివని నేను అనుకొనుచున్నాను, కానీ..."

నేను ఇట్లన్నాను, "అయ్యా, నీకు ధన్యవాదాలు."

అతడు ఇట్లన్నాడు, "అయితే నీవు చేస్తున్న తప్పు విషయము ఒక్కటున్నది."

నేను ఇట్లన్నాను, "ప్రభువు కేవలం ఒక్కదానినే తప్పుగా కనుగొంటాడని నేను ఆశిస్తున్నాను."

95 మరియు అతడు ఇట్లన్నాడు, "సరి, అది...నీవు చేయుచున్న తప్పు విషయము ఇదియే." ఇట్లు చెప్పాడు, "నీవు లోకమునకు అపొస్తలుల పరిచర్యను పరిచయం చేయడానికి ప్రయత్నిస్తున్నావు, మరియు," ఇట్లన్నాడు, "అపొస్తలుల పరిచర్య అపొస్తలులతోనే ముగిసిపోయినది."

96 నేను ఇట్లన్నాను, "ఒక బాప్టిస్టుగా ఒక బాప్టిస్టుతో, నేను నిన్ను ఒక ప్రశ్నను అడగాలని కోరుచున్నాను."

"ఏమిటి?" అని అడిగాడు,

97 నేను ఇట్లన్నాను, "దేవుని వాక్యము, దానిలోని ప్రతీ పొల్లు కూడా ప్రేరేపించబడినదని నీవు నమ్ముతున్నావా?"

అతడు ఇట్లన్నాడు, "ఏమిటీ, నిశ్చయంగా."

98 నేను ఇట్లన్నాను, "అలాగైతే, 'ఒక్క మాటనైనా కలపవద్దు, లేదా ఒక్క మాటనైనా తీసివేయవద్దు,' అని ఆయన చెప్పాడు, ఏలయనగా," అప్పుడు నేను ఇట్లన్నాను, "దేవుని వాగ్దానము ద్వారా, అపొస్తలుల ఆశీర్వాదము ఎక్కడ ప్రజల మీదికి వచ్చినదో నేను నీకు చూపిస్తాను, ఇప్పుడు నీవు దేవుని వాగ్దానమును మరియు ఎక్కడ అది ప్రజల మీదనుండి వెళ్ళిపోయినదో నాకు చూపించు. చూడు, వాక్యములో దానిని నీవు ఇవ్వలేనియెడల, అప్పుడు——అప్పుడు దాని గురించి మర్చిపో, చూశావా," నేనింకా ఇట్లన్నాను, "ఎందుకంటే అది ఇంకనూ కొనసాగుచున్నది."

99 కొన్ని నిముషాలవరకు అతడు అసలు ఏమీ మాట్లాడలేదు. మరియు కావున నేను ఇట్లన్నాను, "మంచిది, అలాగైతే, సహోదరుడా, నేను నిన్ను దీనిని అడుగగోరుచున్నాను. పెంతెకొస్తు దినమున, పేతురు అపొస్తలుల వర్తమానమును పరిచయం చేసాడు. మరియు అది నిజమని మనందరికీ తెలుసు, ఏలయనగా యేసు అతనికి ఇచ్చినటువంటి, రాజ్యపు తాళపుచెవులను అతడు కలిగియున్నాడు. మరియు ఇప్పుడు అతడు ఏమి చెప్పాడో గమనించండి. అతడు ఇట్లన్నాడు, 'మీలో ప్రతి ఒక్కరు, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి, మరియు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఏలయనగా ఈ వాగ్దానము మీకును, మీ పిల్లలకును, దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు పిలుచు వారందరికిని చెందును.' పిదప ఆయన దానిని తీసివేసిన స్థలము ఒకటి ఉన్నయెడల, అప్పుడు పెంతెకొస్తు దినమున పేతురు మాటలకు ఏమి జరిగినట్లు?" చూశారా? లేదు, అది ఎన్నడూ ఆగిపోలేదు!

> మరణమగుచున్న ప్రియమైన గొర్రెపిల్ల, విమోచించబడిన
> దేవుని సంఘమంతయు
> ఇక పాపము చేయకుండా రక్షించబడేవరకు
> నీ ప్రశస్తమైన రక్తము
> దాని శక్తిని, ఎన్నడూ కోల్పోదు.
>
> పిదప ఒక గౌరవనీయమైన, తియ్యని పాటలో,
> రక్షించుటకైన నీ శక్తిని గూర్చి నేను పాడతాను,
> తడబడుతూ, నత్తిగా మాట్లాడు ఈ నాలుక
> సమాధిలో మౌనముగా ఉన్ననూ అట్లు చేయుదును.

100 దేవా దానిని నమ్మడానికి మరియు దానిని పట్టుకొనియుండటానికి, మరియు దాని పక్షమున నిలబడటానికి నాకును, మరియు మా అందరికినీ సహాయం చేయుము, ఎందుకనగా అది సువార్త సత్యమైయున్నది! అవును, అయ్యా.

101 ఒక జ్ఞానవంతుడు ఈ సంగతుల వైపు ఎన్నడూ చూడకూడదు. మరియు అవి పనిచేయవని తెలుసుకోవలసియున్నాడు. అవి ఎన్నడూ పనిచేయలేదు. సంస్థాగతం చేయబడిన ఒక మతము మరియు సంస్థాగతం చేయబడిన

ఒక అనుభవము దేవునియొక్క సన్నిధిలో ఎన్నడూ పనిచేయదు. అది, సంకరములేనిదిగా, దేవుని యొద్దనుండి రావలసియున్నది. అది దేవుని ద్వారా ఎన్నడూ ఉపయోగించబడలేదు, గతంలో ఏ సమయములోను అలాంటి ఒక పద్ధతిని దేవుడు వాడుకోలేదు. ఇప్పుడు మీరు, ఓ, మీరు సభ్యులను మరియు అటువంటి సంగతులను పొందుకోవచ్చును. కానీ నా భావమేమిటనగా దేవునియొక్క అసలైన విత్తనము, పెంతెకొస్తు దినమున కుమ్మరించబడిన ఆశీర్వాదము వంటిది, అది ఎన్నడూ ఒక సంస్థ ద్వారా రాదు; అది ఒక జన్మ ద్వారా, తిరిగి జన్మించుట ద్వారా వస్తుంది.

102 మనము ఇశ్రాయేలును ఒక ఉదాహరణగా తీసుకోవలసియున్నాము, మరి వారు అదేయైయున్నారు. గమనించండి, "వారికి ఏర్పాటుచేయబడిన ఊటయగు ఆయనను, వారు విడచిపెట్టి, మరియు తమ కొరకు తాము తొట్లను తొలిపించుకున్నారు." ఒక మనిషి ఒక ఊట వద్దయుండి త్రాగుచుండగా, మరియు పిదప అతడు దీనినుండి త్రాగుటకు, చూడండి, తన కొరకు తాను ఒక తొట్టిని చేసుకొనగోరడం అనే ఒక——ఒక——ఒక——ఒక విషయాన్ని మీరు ఊహించగలరా? ఇప్పుడు ప్రవక్త చెప్పినది అదే, దేవునియొక్క వాక్యము చెప్పినది అదే. దేవుడు ప్రవక్తతో చెప్పిన విషయం అదేయైయున్నది. "మీరు నన్ను త్రోసివేసి, మరియు——మరియు జీవజలముల ఊటయైన నన్ను విడిచిపెట్టి; మరియు మీ కొరకు మీరు, బ్రద్దలైన తొట్లను తొలపించుకున్నారు, మరియు అవి కారిపోతున్నవి."

103 చూడండి, ఒక దానిని, వారు నియంత్రించగల ఒకదానిని, లేదా వారు ఏమి చేసారో చూపించుటకు ఒకదానిని కావాలనుకున్నారు. సంస్థాగతమైన మతముయొక్క తప్పు అదియే——అదియే. అది ఎల్లపుడూ ప్రయత్నిస్తూ ఉంటుంది, దానిలో వారికొరకై వారు ఏదో ఒకదానిని కలిగియుండాల్సిందే. ఈ వ్యవస్థలు మరియు సాంఘీక సంఘాలు, మరియు మొదలగునవన్నీ వారికి ఉండాల్సిందే, "మరియు ఇప్పుడు నేను దీనికి చెందినవాడను." కేవలం దేవునియొక్క దీనమైన బిడ్డలుగా ఉండటానికి బదులు, వారిని వారు కనపరచుకొనుటకు వారికి ఒకటి కావాలి. దేవుడిని ఆయన విధానంలో దానిని చేయనిచ్చుటకు బదులు, వారి విధానంలోవారు దానిని చేయగోరారు. మరియు ఈనాడు ఆ వ్యవస్థలు సంఘమును ఆ విధంగానే తయారు చేసినవి. కాదు-‐-ప్రతి వ్యవస్థ, అది *ఈ* విధంగా ఉండాలని ఒకటి కోరుతుంది, అది ఆ విధంగా ఉండాలని మరొకటి కోరుతుంది. నీవు ఒక మెథడిస్టువైతే, నీవు దానిని *ఈ* విధంగా ఉంచాలి. ఒక బాప్టిస్టువైతే, *ఈ* విధంగా ఉండాలి. ఒక ప్రెస్బిటేరియన్, క్యాథలిక్కు, ఇంకేదైనా గాని, వారు వారి వ్యవస్థలను కలిగియున్నారు. దానికి వ్యతిరేకంగా ఏమీ లేదు, అయితే నేను మాట్లాడుచున్నది దాని గురించి కాదు.

104 మానవుడు తన విధానములో దానిని చేయగోరతాడు, మరియు దానిని చేయుటకు దేవుడు తన విధానమును కలిగియున్నాడు. మరియు ఆయన ఇట్లన్నాడు, "మీరు ఒక బ్రద్దలైన తొట్టియైయున్న, మీ విధానమును పట్టుకొని వ్రేలాడుతూ; మరియు జీవ మార్గమైయున్న, నా విధానమును స్వీకరించడంలేదు."

105 మరియు ఈనాడు అది ఆ విధంగానే ఉన్నది. అది కొంచెం కూడా మారలేదు. ఒక మనుష్యుడు స్వచ్ఛమైన పరిశుభ్రమైన నీటితో ఉబుకుచున్న ఊటను వదిలేసి,

మరియు పిదప తనకొరకు తానే తయారు చేసుకున్న ఒక బ్రద్దలైన తొట్టియొద్దకు వెళ్ళి మరియు తనకొరకు ఒక తొట్టిని త్రవ్వుకొని, ఆ పశులపాకయొక్క పైకప్పుమీద ఉన్న చెత్తంతా దానిలోనికి కొట్టుకొనివస్తుండగా, పిదప దానినుండి త్రాగాలనుకోవడమనేది, ఎంతటి బుద్ధిహీనతయో ఆలోచించండి. ఖచ్చితంగా ఆ వ్యక్తికి మానసికంగా ఏదో సమస్య ఉన్నది.

106 మరియు లేఖనమును నిర్ధారించి మరియు దానిని మీకు వాస్తవంగా చేసే పరిశుద్ధాత్మను స్వీకరించడానికి బదులు, ఒక మనుష్యుడు లేఖనమును గూర్చిన ఒక——ఒక సంఘ విధానమైన ఆలోచనకు వ్రేలాడినప్పుడు, ఆ వ్యక్తితో ఆత్మసంబంధముగా ఏదో సమస్య ఉన్నది. అది ఖచ్చితంగా నిజము. నిశ్చయంగా, పరిశుద్ధాత్మ! వారేమి అనుకుంటున్నారో, ప్రతి ఒక్కరూ బైబిలు గురించి తమ స్వంత అనువాదమును కలిగియున్నారు. దేవునికి మీ సహాయము అవసరములేదు. దేవునికి మీ అనువాదము అవసరము లేదు.

107 దేవుడే తన స్వంత అనువాదకుడు. దేవుడు దానిని ఎలా చేస్తాడని చెప్పాడో ఆయన——ఆయన దానిని చేయుట ద్వారానే ఆయన అనువాదము చేస్తాడు. ఆదియందు ప్రభువు, "వెలుగు కలుగును గాక," అని పలికాడు మరియు వెలుగు కలిగినది. దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. దేవుడు అట్లు చేసాడు. "ఒక కన్యక గర్భవతియగును" అని ఆయన చెప్పాడు, ఆమె గర్భవతియైనది. దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. "శరీరులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను," అని ఆయన చెప్పాడు. దానికి ఎటువంటి అనువాదము అవసరం లేదు. దేవుడు ఆయన వాక్యమును ప్రత్యక్షపరచుట ద్వారా, మరియు దానిని ఋజువుచేయుట ద్వారా, దానిని నిర్ధారించుట ద్వారా దానిని అనువదిస్తాడు.

108 ఆ విధంగానే ఒక ప్రవక్త దేవునిచేత పంపబడ్డాడని ఋజువుచేయబడతాడు. ఆయన ఇట్లన్నాడు, "ఆత్మసంబంధియైనా లేదా ఒక ప్రవక్తయైనా మీ మధ్య ఉండినయెడల, ప్రభువగు నేను దర్శనముల ద్వారా నన్ను నేను అతనికి తెలియజేసుకుంటాను, కలల ద్వారా అతనితో మాట్లాడతాను. మరియు అతడేమి చెప్పునో అది జరిగినయెడల, అప్పుడు అతనికి భయపడుడి; కానీ అది జరగనియెడల, అట్లు చేయకండి."

109 దేవుడు తన వాక్యమును పలికినప్పుడు కూడా అది ఆ విధంగానే ఉంటుంది, మరియు మనుష్యుడు ఇట్లంటాడు, "వాక్యము ఇదే," మరియు అది ఆ విధంగానే జరుగుచున్నయెడల, అప్పుడు దానిని చేయుచున్నది దేవుడే.

110 అయితే అతడు, "అది *ఈ* విధంగా ఉన్నది, మరియు ఆ దినములు గతించిపోయినవి" అని చెప్పినట్లైతే, ఇంకేమిటి అది అంతా...అతడు, తన చేతిలో రొట్టెను కలిగియుండే, పిల్లల వద్దకు చేరి, మరియు దానిని వారి దగ్గరనుండి తీసివేస్తాడు; మరియు వారు ఆకలితో అలమటిస్తూ ఉంటారు. ఈ ఊట అక్కడ ఉండగా మీరు ఒక తొట్టిలోనుండి ఎందుకు త్రాగాలనుకుంటారు?

111 ఇప్పుడు ఒక జీవపు ఊట అంటే ఏమిటి? జీవపు ఊట, జీవజలముల ఊట అంటే ఏమిటి? మనము దానిని, ఊరుచున్న ఒక నీటి బుగ్గతో పోలుస్తాము.

112 ఇప్పుడు మీరు ఒక తొట్టికి మరియు ఒక జీవపు ఊటకు మధ్యగల తేడాను గమనించాలని; ఒక నీటిబుగ్గకు, మరియు పురుగులు, బల్లులు, కప్పలు, క్రిములు, ఇంకా-ఏమిటి అటువంటివాటితో నిండియున్న ఒక పాత బ్రద్దలైన తొట్టికి మధ్యగల తేడాను గమనించాలని, నేను కోరుతున్నాను.

113 మరియు ఇక్కడ ఒక నీటి బుగ్గ ఉన్నది. ఇప్పుడు దీనిని గమనించండి. అది దానినది-నింపుకోగలదు. మీరు పెద్ద వ్యవస్థలను పొందుకోనక్కర్లేదు మరియు చాలా డబ్బును దానిలోనికి తేనక్కర్లేదు. మీరు అనేకమంది సభ్యులను చేర్చనక్కర్లేదు. వారిలో ఉన్న జీవపు ఆత్మ పనిచేయుట ద్వారా, అది దాని సభ్యులను పోషించుకుంటుంది.

114 దానినుండి వచ్చే నీళ్ళు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన, తాజా నీళ్ళైయున్నవి. మురికిగా ఉండి, నలభై, యాభై భిన్నమైన మెదడులతో గందరగోళమైపోయి, "ఇది సరియైనది, మరియు అది సరియైనది, మరియు ఈ ఆలోచన సరియైనది," అని చెప్తూ, మరియు వారు చేస్తున్న విధంగా, వోట్లు వేసి పిలుస్తూ, మరియు పిదప దానినుండి ఒక సంఘశాఖను తయారు చేసే ఒక తొట్టి కాదు. ఇది దేవుని చేతిలోనుండి వచ్చుచున్నట్టి, స్వచ్ఛమైన, శుభ్రమైన, సంకరములేని దేవుని వాక్యమైయున్నది. ఇది ఒక అసలైన నీటిబుగ్గయై యున్నది.

115 గమనించండి, దాని బలముయొక్క రహస్యము దానిలోపలే ఉన్నది. మనుష్యుడు దానిని కనుగొనలేడు. దాని క్రిందనున్న, ఒక విధమైన ఒత్తిడి, దానిని పైకి ఉబికేలా చేస్తున్నది.

116 నాకు జ్ఞాపకమున్నది, నేను ఇండియానా రాష్ట్ర గేమ్ వార్డెనుగా ఉండియున్నాను, నేను హారిసన్ ప్రాదేశిక విభాగంలో, ఒక ఫలానా బావియొద్దకు, ఒక ఊటయొద్దకు వెళ్తుండేవాణ్ణి. అది ఎల్లప్పుడూ ఉబుకుతూ ఉండేది. మరియు కేవలం, ఓ, అది అత్యంత సంతోషము కలిగియున్నదానివలె అగుపించినది. నేల మీద, మంచు కురిసినా, మంచు గడ్డకట్టినా, ఎంత చల్లగా ఉన్ననూ, అదింకను ఉబుకుతూ ఉండేది; మనుష్యుని-చేత తయారు చేయబడిన కొలనులు మరియు తొట్లేమో, కప్పలను మరియు ప్రతిదానిని కలిగియుండి, అక్కడ బయట, గట్టిగా గడ్డకట్టిపోయి ఉంటాయి.

117 మరియు ఏ సంఘశాఖయైనా ఆత్మ కొద్దిగా కొదువయైనా, లేదా వాతావరణం కొద్దిగా మారినా, అది గడ్డకట్టిపోతుందని అది చూపించుచున్నది. అయితే దేవునియొక్క ఊట, ఆయన—ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు అన్నట్లుగా ఉంటుంది, అది దానినుండి అన్నిటినీ బయటకు ఉబికిస్తూ మరియు దానినుండి బయటకు నెట్టివేస్తుంది. మరైతే అసలు ప్రారంభములోనే దానిలో ఏమియు లేవు. మరియు ఏమైనా దానిలో పడినాగాని, అది వాటిని దానిలోనుండి బయటకు నెట్టివేస్తుంది.

118 అది ఆ విధంగా ఉబుకుతూ ఉన్నది, మరియు నేను ఇట్లన్నాను, ఒక రోజు అక్కడ కూర్చొని, నేను ఇట్లు తలంచాను, "నేను ఒక్క క్షణం ఆ ఊటతో మాట్లాడతానని, నేను నమ్ముతున్నాను." నేను నా టోపీ తీసివేసి, మరియు ఇట్లన్నాను, "నీవు దేని గురించి ఇంత సంతోషంగా ఉన్నావు? దేని గురించి నీవు

ఇంతగా ఉబుకుతున్నావు? బహుశా అప్పుడప్పుడు ఆ జింకలు నీ యొద్దనుండి నీళ్ళు త్రాగుచున్నందుకై యుండవచ్చును."

అది గనుక మాట్లాడగలిగితే, "కాదు" అని అది చెప్పియుండేది.

నేను ఇట్లన్నాను, "బహుశా నేను నీ యొద్ద నీళ్ళు త్రాగుచున్నందుకై యుండవచ్చును."

"కాదు, అది కాదు."

119 నేను ఇట్లన్నాను, "సరి, నిన్ను ఇంత స్వచ్ఛముగా, ఇంత పరిశుభ్రముగా ఉండునట్లు చేసేది ఏమిటి? కావున ఆ ఉప్పొంగుచున్నది ఏమిటి——ఏమిటి, ఏదియు నిన్ను గడ్డకట్టనీయకుండా, అన్నివేళలా నిన్ను ఆనదింపజేస్తూ, నిన్ను ఉబికించేది ఏమిటి? నీవు గాలిలోనికి చిందుతున్నావు, మరియు అక్కడ స్వచ్ఛమైన నీరు తప్ప, మరేదియు లేదు."

120 అది గనుక నాతో మాట్లాడగలిగినట్లైతే, ఆ ఊట నాతో ఏమి చెప్పియుంటుందో మీకు తెలుసా? అది ఇట్లు చెప్పియుండేది, "సహోదరుడా బ్రెన్హామ్, ఉబుకుచున్నది నేను కాదు, అది వెనుక ఉన్నది ఏదో, నన్ను ఉబికింపజేస్తున్నది." మరియు ఆ విధంగానే ఇది ఉన్నది...అది చాలా స్వల్పమైన మాట, కానీ నా భావమేమిటో మీకు తెలుసు.

121 మరియు తిరిగి-జన్మించిన అనుభవము ఆ విధంగానే ఉన్నది. మీరు దానిని ఆపలేరు. అది మీలో ఉండి, నిత్యజీవములోనికి ప్రవహిస్తున్న ఒక—— ఒక నీటి బుగ్గయైయున్నది. చూడండి, మీరు ఏమీ చేయనవసరములేని ఒక విషయము, దానిలో ఉన్నది. మానవుడిచేత-నిర్మించబడిన తొట్లు గడ్డకట్టిపోయి, మరియు పిదప అవి ఉజ్జీవము కొరకు మరియు ప్రతిదాని కొరకు బిక్షమెత్తుతూ ఉండవచ్చును, కానీ ఆ ఊట క్రింద ఉండి, ఆ ఊటలో బ్రతుకుచున్న ఒక మనిషియైతే, అది రాత్రింబగళ్ళు అలాగే ఉంటుంది! లేదు, స్థానిక వర్షాలపైన మరియు స్థానిక ఉజ్జీవాలపైన మీరు ఆధారపడనవసరము లేదు. మీరు దానితో నిండియున్నారు. "నేను అతనికి, అతనిలో ఉబుకుచుండే, జీవపు ఊటను ఇచ్చెదను." దానిలో ఏదో విషయమున్నది, ఎందుకంటే అది అనుదినము తాజాగా, స్వచ్ఛముగా, మరియు పరిశుభ్రముగా ఉన్నది. అది మీ హృదయములోను మరియు మీ నోటిలోను ఉన్న సంకరములేని దేవునియొక్క వాక్యము, దాని కొరకు అదే మాట్లాడుకొనుచు, దానినది నిర్ధారించుకొనుటయై యున్నది. వర్షం కురుస్తుందా, మంచు పడుతుందా, లేదా అది ఎలాంటి వాతావరణము అనేది నేను లెక్క చేయను, మీరింకను సంతోషంగానే ఉంటారు ఎందుకనగా ఆ లోపల పరిశుద్ధాత్మ ఉబుకుతూ ఉంటాడు. అదియే దాచబడిన శక్తియైయున్నది. గమనించండి. ఓ, దానియొక్క రహస్యము దానిలోపలె ఉన్నది.

122 త్రాగు ప్రతివానికి మరియు దానిని ఉపయోగించుకునే ప్రతివానికి, అది ఉచితముగా, దానినది ఇచ్చివేసుకుంటుంది. ఇప్పుడు మీరు ఎంచుకుంటూ, ఇట్లనకండి, "మంచిది, ఇప్పుడు నేను ఒక మెథడిస్టును గనుక ఒక ఉజ్జీవము కొరకు, నేను ఒక మెథడిస్టు సంఘానికి వెళ్ళవలసియున్నది. నేను ఇక్కడికి వెళ్ళవలసియున్నది, అయితే (ఒకవేళ) నేను ఒక పెంతెకొస్తు ఉజ్జీవకర్తను గనుక నేను పెంతెకొస్తు వద్దకు వెళ్ళవలసియున్నది." నేను మీకు చెప్తున్నాను,

ఆ ఉబుకుచున్న నీటి బుగ్గను, ఆ ఊటను మీరు కలిగియున్నప్పుడు, మీరు దానినుండి త్రాగుచున్నప్పుడు, ఎటువంటి భేదము ఉండదు, అక్కడికి వచ్చే దేనికైనా మీరు ఇచ్చివేస్తారు. మీరు ఒక క్యాథలిక్కుకు, ఒక ప్రొటెస్టెంటుకు, ఒక యూదునికి, ఒక నాస్తికునికి, లేదా అది ఎవరైనా గాని వారికి జీవముకై నిరీక్షణను ఇచ్చుటకు ఇష్టపడతారు. దానిని చేయుచున్న ఒకదానిని, మీరు నిజంగా, నిజంగా మీలోపల కలిగియున్నారు.

123 దాని గురించి మీరు మరొక విషయమును గమనిస్తారు, మీరు దానిని పంపు కొట్టవలసిన అవసరము లేదు. మీరు దానిని లాగుతూ, మరియు దానిని పంపు కొట్టవలసిన అవసరము లేదు. నేను దానిని ఎంతగా చూశానంటే అది నాకు చిరాకు కలిగిస్తుంది, ఏదో బలవంతము చేస్తూ; కొంత సంగీతం వాయిస్తూ, పైకి-మరియు- క్రిందకి దూకుతూ, లేదా——లేదా, "ఈ ఘడియ యొక్క మానిషి," అంటూ పట్టణములో పెద్ద వ్రాతలను మరియు పెద్ద పెద్ద గురుతులను పెట్టడంవంటివి చేస్తారు.

124 ఈ ఘడియయొక్క మనిషి ఒకే ఒక్కరు ఉన్నారు, మరది నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతీగానున్న, యేసుక్రీస్తేయై యున్నాడు. దేవునియొద్ద నుండి వచ్చిన ఒకేఒక్క వర్తమానికుడు ఉన్నాడు, మరియు ఆయనే——ఆయనే యేసుక్రీస్తైయున్నాడు. అవును, అయ్యా.

125 మీరు దానిని పైకి పంపు కొట్టనవసరం లేదు, లేదా దానిని క్రిందకు లాగనవసరం లేదు. లేదా, కాదు, మీరు దానిలో చేరనవసరం లేదు. మీరు దానిని కేవలం, ఉచితముగా తీసుకుంటారు. ఆమేన్. "నేనే జీవజలముల ఊటనైయున్నాను; మీరు వెళ్ళి మరియు మీ కొరకు కొన్ని తొట్లను తయారు చేసుకోవడానికి, మీరు నన్ను విడిచిపెట్టారు." ఇప్పుడు మీరు దానిని పంపుకొట్టనక్కర్లేదు, బలవంతపెట్టనక్కర్లేదు, దానిని లాగనవసరంలేదు, మరియు దానిలో చేరనవసరంలేదు, దానిని త్రవ్వనవసరంలేదు, మరేదియు చేయనవసరంలేదు. మీరు కేవలం, దానినుండి ఉచితముగా తీసుకోవలసియున్నారు.

126 దానిలోనుండి ఏది వెళ్తుందో, అది ఏమి చేసినదో మీకు చెప్పడానికి, ఒక వడకట్టు బట్టవలె మానవ-కల్పితమైన ఎటువంటి వేదాంతము, మీకు అవసరం లేదు. ఏదియు అవసరం లేదు. ఏదో ఒక విద్యాసంస్థయొక్క ఏదో మానవ-కల్పితమైన వేదాంతము, దీని యందు, దీని యందు స్వనీతి-గల మతము, లేదా ఏదో ఒక మతపరమైన వ్యవస్థ అనే తొట్టి; మీకు అది అవసరం లేదు. అది ఉండవలసిన అవసరంలేదు. మీరు దానిమీద ఒక గుడ్డపేలికను పెడితే, అది దానిని పైన గాలిలోనికి ఎగరవేస్తుంది. దానితో దానికి ఎటువంటి అవసరం లేదు. అది దానినదే నింపుకుంటుంది! అది జీవములోనికి ఉబుకుచున్న దేవునియొక్క శక్తియైయున్నది. ఒక మనుష్యుడు ఒక పద్ధతిలోనికి చేరడానికి అటువంటి ఒకదానిని ఎందుకు వదిలిపెడతాడు అన్నదాని గురించి, నేనసలు చెప్పలేను. దానికి ఎటువంటి వడకట్టు గుడ్డపేలికలు అవసరం లేదు. దానికి అది అవసరము లేదు. దానికి అవసరం లేదు-_ _ _దాని నింపుదల కొరకు అది స్థానిక వర్షాలపై ఆధారపడవలసిన అవసరం లేదు. అది అన్నివేళలా నిండుగా ఉంటుంది. ఆమేన్.

127 ఒక మనిషి, “ఈ రోజు నేనొక దరిద్రమైన పరిస్థితిలో ఉన్నాను,” అని వారు అనడాన్ని నేను వింటుంటాను. ఓ, మై!

128 ఓ, సంగతులు సరిగా జరుగుచున్నను లేదా సరిగా జరుగకపోయినను, దేవుని సన్నిధిలో జీవించుచున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఆయనే నా జీవము. ఆమేన్. ఆయనే మన జీవము. ఆయనే జీవము, సమృద్ధియైన జీవమైయున్నాడు. అవును, అయ్యా. మరియు——మరియు అది మన కొరకు ఏమి చేస్తుందో చూడండి. దానియొక్క శక్తి మరియు స్వచ్ఛత దానిలోనే ఉన్నది. తొట్టిలోనుండో లేదా ఏ ఇతర పద్ధతిలోనుండో దానికి ఎటువంటి తయారీ అవసరం లేదు.

129 ఎవరో ఒకరు ఇట్లంటారు, “సరే, నీ సహవాసపు కార్డు ఏమిటి? నీవొక మంచి బాప్టిస్టువేమో చూద్దాము. నీవు ఒక కార్డును కలిగియున్నావేమో నేను చూస్తాను.” లేదా——లేదా, “...ఒక మంచి పెంతెకొస్తు...నీవు ఏకత్వమువాడవా... ద్విత్వమువాడవా...త్రిత్వమువాడివా.” లేదా——లేదా “...ఇంక దేనికి చెందినవాడవు.” చూడండి, దానికెలాంటి తయారీ అవసరం లేదు. అది ఎల్లప్పుడూ ఉబుకుతూనే ఉన్నది.

130 మీకు తెలుసా, నేను ఈ పాత తొట్టిని కలిగియుండేవాణ్ణి, వాటిని అక్కడ నుండి బయటకు తీయడానికి, నేను అక్కడ దిగువున నీళ్ళు పోసి మరియు ఈ పీల్చుకునే పంపుతో, దానిని ఎంతగానో సిద్ధపరచవలసియుండేది; మీకు తెలుసా, దానిలో మరికొన్ని నీళ్ళను పోసాను, మరియు పురుగులను మరియు అటువంటివాటిని బయటకు తీయడానికి, పురుగులను మరియు అటువంటివాటినే లోపలికి పోసినట్లైనది. ఈ వ్యవస్థలకు సంబంధించిన ఉజ్జీవముల విషయం సరిగ్గా అట్లే ఉన్నది.

131 అయితే, దేవునికి కృతజ్ఞతలు, “రక్తముతో నిండియున్న ఒక ఊటయున్నది, పాపులు ఆ ప్రవాహం లోనికి దూకుతారు!” మీరు సంఘ సభ్యులను తయారు చేయరు; వారు ఆ ఊటయొద్దకు వచ్చినప్పుడు మీరు వారిలోనుండి క్రైస్తవులను తయారు చేస్తారు.

132 అటువంటి ఒక మురికి గుంట నుండి త్రాగడానికి, మీరు జీవజలపు ఊటను ఎందుకు విడిచిపెడతారు?

133 ఎటువంటి పంపు కొట్టడము లేదు; దానియొక్క శక్తి దానిలోనే ఉన్నది. దానికి ఎటువంటి తయారీ అక్కర్లేదు, అవును, అయ్యా, ఏలయనగా (స్వయంగా) దాని స్వంత జీవము దానిలోనే ఉన్నది. ఆ ప్రకారంగానే దేవునియొక్క విత్తనము ఒక మానవుడి హృదయంలో ఉంటుంది. దేవునియొక్క జీవము వ్యక్తిలో ఉంటుంది, సంఘములో కాదు, నీ లోపల, అది నీ లోపల ఉన్నది, నీ లోపల ఆ జీవకణమును కలిగియున్నది నీవేయైయున్నావు.

134 కేవలం ఒక్కసారి దానిని రుచిచూస్తే అది అన్ని రకాల మతబోధకులను ఒప్పింపజేసే విధంగా ఉంటుంది. క్యాథలిక్కు యాజకుడిని అడగండి, బాప్టిస్టును అడగండి, ఎవరైనప్పటికీ వారిని అడగండి. ఈ గొప్ప తాజా ఊటయొక్క నీటిని ఒక్కసారి రుచి చూస్తే చాలు, నేను మీకు చెప్తున్నాను కదా, అది సత్యమని ఒప్పింపజేసే విధంగా అది ఉంటుంది. ఎలాగైనను, మీ ఆకలిగొనే అంతరాత్మకే,

ఎలాగైనను, దప్పిగొనువారికే అది ఒప్పింపజేసే విధంగా ఉంటుంది. ఇప్పుడు మీరు గనుక దాహం కలిగిలేనట్లైతే-‐‐ఈ చిన్న బాప్టిస్టువాడు, ముందుగానే అసలు, అతడు దాహమును కలిగిలేడు; అయితే అతడు దప్పిగొన్నప్పుడు మాత్రం, నీళ్ళు అత్యంత రుచిగా ఉన్నాయి. అది నిజము, అయితే, "దప్పిగొనువారు ధన్యులు" అని యేసు చెప్పినట్లు, మీరు దప్పిగొనవలసియున్నారు. "నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు." ఆమేన్. స్నేహితుడా, యేసు దానిని చెప్పాడు. అవును, అయ్యా, దప్పిగొనువారికి అది ఒక ధన్యకరమైన ఊటయైయున్నది.

135 ఎవరైనా సరే ఒక బురదగుంట కొరకు దానిని ఎందుకని మారకం చేయగోరాలి? "ఆయన వాక్యమునకు ఒకటి కలిపినా లేదా ఆయన వాక్యము నుండి ఒకటి తీసివేసినా, వాని భాగము జీవగ్రంథములోనుండి తొలగించబడుతుంది," అని దేవుడు ఏదైతే చెప్పాడో, అదేయైయున్న మానవ-కల్పిత సిద్ధాంతాలయొక్క మురికితో మరియు పురుగులతో నిండియున్న, ఒక బురదగుంట నీటి కొరకు మీరు ఒక ఊటను ఎలా మారకము చేయగోరతారు?

136 మరియు "ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును, మరియు దూరస్థులందరికినీ, అనగా ప్రభువైన మన దేవుడు పిలిచినవారందరికినీ చెందును," అని దేవుడు ప్రతీ తరములోను తాను ఈ వాక్యమును నిర్ధారిస్తాడని వాగ్దానం చేసియుండగా, సంవత్సరాల తరబడి మురికిగానున్న సిద్ధాంతపరమైన పంపునుండి, అనగా ఏదో పాత మన్నానుండి మీరు ఎందుకు తీసుకుంటారు? బహుశా ఆ మన్నా మంచిదేయై ఉండవచ్చును, దానికి వ్యతిరేకంగా ఏమియు లేదు, మార్టిన్ లూథర్ దినములలో, దీని దినములలో మరియు దాని దినములలో, మరియు ఇతర సంస్కరణకర్తల దినములలో, దాని గురించి ఏమియు లేదు; అయితే ఆ మన్నా చాలా కాలం క్రితం కురిసినదైయున్నది.

137 బైబిలు గ్రంథములో మనం గమనించినట్లైతే, దానిని వారు ప్రతీ దినము ఏరుకోవలసియున్నది. వారు క్రొత్తది తీసుకోవలసియున్నది. అది కొద్దిగా పాతబడిన తరువాత, అది కుళ్ళిపోయినది. అది విరవబడకుండా కుళ్ళిపోదు. దానిని——దానిని కుళ్ళిపోవునట్లు చేయడానికి, అది దానిలో సూక్ష్మక్రిములను కలిగియుండవలసి యున్నది. అది ఆ విధంగా ఉన్నదని మనకు తెలుసు.

138 మరియు వ్యవస్థలు ఆ ప్రకారంగానే ఉంటాయి! ఒక గొప్ప ఉజ్జీవం నుండి మరొక గొప్ప ఉజ్జీవం వరకు అది అక్కడే పడియున్న తరువాత, అది మురికిదైపోయి మరియు పురుగులతో నిండుతుంది, మరియు మనము వాటిని పిలిచే విధంగా, నాచు-పురుగులతో, దానిలోనికి పాకి వచ్చిన చిన్న పురుగులతో నిండియున్న ఒక తొట్టి వలెనున్నది.

139 మరియు ఈనాడు చాలా మంది ప్రజలయొక్క అనుభవముతో ఉన్న సమస్య అదేయైయున్నది. వారు——వారు కేవలం ఒకదాని నుండి ఒకదాని యొద్దకు, మరియు ఒకదాని నుండి మరొకదాని యొద్దకు ప్రాకుచున్న నాచు-పురుగులతో నిండియుండి, అసలు సత్యమే లేనటువంటి కథలను చెప్తుంటారు. అది నిజము, ఒకదాని నుండి మరొకదానిలోనికి ప్రాకుతుంటారు. "నేను ఒక మెథడిస్టుగా ఉండేవాణ్ణి; నేను బాప్టిస్టులో చేరాను. నేను ఒక క్యాథలిక్కుగా ఉండేవాణ్ణి; నేను దీనిగా మారాను. నేను దానిగా మారాను." అవి కేవలం నాచు-పురుగులైయున్నవి.

140 ఓ, అదంతా మరచిపోయి, మరియు ఊట యొద్దకు రండి (ఆమేన్!), నీటి బుగ్గయొద్దకు, క్రీస్తుయొక్క నిత్యముగ-నుండు సన్నిధిలోనికి రండి! ఆయన తరిగిపోని జీవపు ఊటయని నేను నమ్ముచున్నాను. మీరు ఆయనయొద్ద నుండి ఎంత ఎక్కువగా పొందుకుంటారో, అది అంత తాజాగా, అంత చల్లగా, మరియు అంత శ్రేష్ఠముగా, మరియు అంత తియ్యగా మారుతుంది. నేను ఇప్పటికి ముప్పై-మూడు సంవత్సరాలుగా ఆయనను సేవించుచున్నాను, మరియు ప్రతి దినము అది ముందున్నదాని కంటెను అత్యంత మాధుర్యముగా మారుచున్నది. నేను ఎన్నడూ...మనము ఈ నీటి నుండి త్రాగినట్లైతే మీరెన్నడూ దప్పిగొనరని ఆయన చెప్పాడు. అది ఎంత ఘనమైనదో గమనించుడి. ఓ!

141 ఈనాడు అనేకులు చేస్తున్నట్లుగానే ఇశ్రాయేలీయులు చేశారు, వారు తమకొరకు తాము తొట్లను తొలిపించుకొనుటకు, జీవజలముల ఊటను విడిచిపెట్టారు.

142 ఇప్పుడు ఒక్క క్షణం కృపను గూర్చి, దేవుని కృప అనగా ఏమిటో మాట్లాడుచున్నాను. మనకు చట్టాలు మరియు నియమాలు ఉన్నాయి, "మరియు మీరు ఈ స్థాయికి సరితూగనట్లైతే...నేను ఒక మతసంబంధమైన కొలత కర్రను కలిగియున్నాను; మీరు సరిగ్గా దానితో సరితూగనియెడల, మీరు, మీరు లోపలకు రాలేరు," మరియు మొదలగునవి ఉన్నాయి. అయితే దేవుడు కృప ద్వారా మనలను రక్షిస్తాడు, ఒక కొలత కర్ర ద్వారా కాదు. చూశారా? అయితే దేవుడు, అసలు ఇది ఎలా జరిగినదని, ఇప్పుడు కృపను గూర్చి మాట్లాడుచున్నాను, ఆయను నుండి త్రాగుచుండగా, ఈ కొలత కర్ర నుండి...

143 సణుగుడు, సణుగుచున్న ఇశ్రాయేలు. గమనించండి, ఆయన ఇట్లు చెప్పాడు, "మరియు నేను మిమ్మల్ని మరలా దర్శిస్తాను." లేఖనములో గమనించండి. గమనించండి, ఆయన వారిని మరలా దర్శించుటకు, వారిని పరీక్షించబోవుచున్నాడు. ఎఱ్ఱ సముద్రమునొద్ద, సణుగుచున్న ఇశ్రాయేలీయులు, స్వతంత్రులగుటకు, ఐగుప్తుయొక్క మురికి నీటిగుండా ఆయనను వెంబడించుటకు ఆహ్వానించబడ్డారు. వారు బానిసలుగా ఉన్నారు. ఆయనతో కలిసి, ఒక స్వతంత్ర జనముగా ఉండుటకు రమ్మని వారు ఆహ్వానించబడ్డారు. మృత సముద్రము, ఆ మృత సముద్రము; లేదా ఆ ఎఱ్ఱ సముద్రముగుండా బయటకు వచ్చి; దానిగుండా బయటకు వచ్చి, అరణ్యములోకి వెళ్ళుటకు ఆహ్వానించబడ్డారు, వారికిని మరియు సున్నతిలేకుండా వారిని అనుకరిస్తున్న అనుకరణకర్తలకును మధ్య, వేర్పాటు కలుగజేయుటకైయున్నది.

144 ఓ, అదియే సమస్యను కలుగజేసినది. వారిలో ప్రతియొక్కరు సరిగ్గా అరణ్య..., లేదా, సరిగ్గా—సరిగ్గా సముద్రములోనే నశించిపోయారు, ఫరో మరియు అతని సైన్యము నశించిపోయారు. మానవ మాత్రులు సహజాతీతమైన శక్తి ద్వారా నడుచుటను వారు చూశారు, కావున ఆశీర్వాదములో పాలులేకుండగనే, వారు వచ్చి మరియు దానిని అనుకరించుటకు ప్రయత్నించారు. మరియు వారట్లు చేసినప్పుడు, వారు నశించిపోయారు. అది ప్రకృతి సంబంధమైన పోలికయైయున్నది.

145 దానిని చేయుటకు ప్రయత్నించే ఒక మనుష్యుడు, ఏదో ఒకదానిని అనుకరించుటకు ప్రయత్నించుచున్నప్పుడు, అప్పుడు అతడు ఒక నిజమైన

క్రైస్తవుడిని శరీరసంబంధముగా అనుకరిస్తున్నాడు.

146 అక్కడున్న నా భారతీయ సహోదరునికి అది తెలుసు. బొంబాయికి రండి మరియు అక్కడున్న ఆ ప్రజలు, ఆ హిందువులు మరియు మొదలగువారు, కడ్డీలపై పడుకొనుటను మరియు...గాజు పెంకులపై నడుచుటను మరియు—మరియు నిప్పులో నడుచుటను మీరు చూస్తారు, వారు ఏమి చేయగలరన్నదానిని, మరియు అటువంటివాటిని చూపించుటకు అట్లు చేస్తారు...అది అక్కడ అడవిలో ఉండి, తన దేవుడికి బలియాగముగా దానిని చేస్తున్న ఒక మనుష్యుడిని శరీరసంబంధముగా అనుకరించుటయై యున్నది.

147 ఎవరో ఒకరు మరొకరివలె ఉండుటకు ప్రయత్నిస్తూ, చేయుచున్న శరీర సంబంధమైన అనుకరణలను, మనము అన్ని మతపరమైన జీవనాలలో కనుగొంటాము. మీరు ఉండవలసిన ఒకేఒక్క మాదిరి ఉన్నది, అది వాక్యమైయున్న, యేసు క్రీస్తువలె ఉండటమైయున్నది. మరియు పిదప దేవుని వాక్యము మీయొద్దకు వచ్చినప్పుడు, అది ఆ విధంగానే ఉంటుంది.

148 అయితే ఎలాగైనను, దేవుడు వారిని వాగ్దాన దేశమునకు నడిపించాడు. వారు, దీనిని కూడా కనుగొన్నారు, ప్రతీ తొట్టి, ఇప్పుడు వారి ప్రయాణంలో అరణ్యముగుండా వారు వెళ్ళడం ప్రారంభమైనది మొదలుకొని, వారు ప్రత్యేకపరచబడిన తర్వాత, వారికి, ప్రతీ తొట్టి ఎండిపోయినట్లుగా వారు కనుగొన్నారు.

149 మరియు సహోదరుడా, నీవు వాగ్దాన దేశమునకు ఈ ప్రయాణమును మొదలుపెట్టినప్పుడు, నీవు కూడా అదే విషయాన్ని కనుగొంటావు. తలుపులు మూసివేయబడి యుండుటను నీవు కనుగొంటావు. ఆ ఆంగ్లికన్ లేక అతడెవరైనను, ఆ చిన్న బోధకుడు చెప్పిన విధంగా ఉన్నది, మరియు మొదటి విషయమేమిటో మీకు తెలుసా, అతని సంఘము అతణ్ణి గెంటివేసినది. చూడండి, అనేకులు పరిశుద్ధాత్మను పొందుకొనుటకు అతడు కారకుడైన వెంటనే, అదే దాని ముగింపైనది.

150 మరియు మనము...మరియు ఇశ్రాయేలీయులు ఉదాహరణలవలె ఉండగా, వాగ్దాన దేశమునకు వారియొక్క ప్రయాణములో, వారు అదే విషయాన్ని కనుగొన్నారు. తొట్లన్నీ ఎండిపోయి ఉన్నవి. అవును, ఆయనయొక్క వాగ్దాన వాక్యమునకు విధేయతతో సాగుచున్న వారి ప్రయాణములో, వారి ప్రయాణంలో, ఆ తొట్లను, ఎండిపోయినవాటిగా వారు కనుగొన్నారు. ఇప్పుడు ప్రయాణమునకు, ఆ తొట్లపై—తొట్లపై ఆధారపడలేరని వారు కనుగొన్నారు.

151 మరియు దేవుని వాక్యమునకు విధేయతకలిగి మీరు ప్రయాణము చేయబోతూ, మరియు ఇందులో చేరుటకు, అందులో చేరుటకు ప్రయత్నము చేసినట్లైతే, దానికి సహకారంగా ఉండటానికి లోకములో ఒక్క తొట్టి కూడా లేదని మీరు కనుగొనబోవుచున్నారు. అసలు లేనేలేదు. నీవు ఒక వ్యక్తివి. దేవుడు నిన్ను ఎలా నడిపించాలని కోరుచున్నాడో సరిగ్గా అట్లే ఆయన నిన్ను నడిపిస్తాడు. పిదప, ఈనాడు మనము దానినే కనుగొన్నాము, మరి తొట్లన్నీ ఎండిపోయి ఉన్నవి.

152 అయితే తన ప్రజలకు తనయొక్క వాగ్దానమును నిలబెట్టుకునే దేవునికి మాత్రం, వాగ్దానములు, ఎల్లప్పుడూ సత్యమైయున్నవి. వారికి

అవసరమైనవాటన్నిటినీ ఆయన సమకూర్చుతాడని ఆయన వాగ్దానం చేశాడు, కావున ఆయన దానిని చేశాడు. ఎండిపోయిన, ఖాళీ తొట్ల మధ్యన, అసలు దాని గురించి ఆలోచించండి, మరి ఇశ్రాయేలీయులు, ఎడారిలో, వారియొక్క ప్రయాణములో సణుగుతూ ఉన్నారు, ఆయన తనయొక్క సేవకుడైన–నాయకుడిని, ప్రవక్తయైన మోషేను, ఒక ప్రక్కకు పిలిచి, మరియు ఆయనయొక్క విశ్వసించుచున్న పిల్లలు నశించిపోకుండునట్లు, కొట్టబడిన బండలోనుండి, జీవజలపు ఊటను తెరిచాడు.

153 ఈ దినమందు, నాకైతే, అది కృపను గూర్చి మాట్లాడుచున్నది. మనము యోగ్యులము కాము. మనము చేసిన విధానము, మనము జీవించిన విధానము, మనము అయోగ్యులమైయున్నాము.

154 అయితే దేవుడు, ఈ దినమున, ఎలాగంటే సరిగ్గా ఇక్కడే ఈ ఉదయము, చూడండి, మెథడిస్టుకు, బాప్టిస్టుకు, ప్రెస్బిటేరియనుకు, క్యాథలిక్కుకు, మరియు అందరికీ, ఆయన ఒక ఊటను తెరిచాడు. హెబ్రీ 13 దీనిని ఋజువు చేస్తుంది, ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని ఋజువు చేస్తుంది. కాబట్టి అది——అది, యోహాను 3:16ను సత్యమని నిరూపిస్తుంది, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు, విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

155 మరియు అది అనేక కారణాలను బట్టి పైకెత్తబడినది, ఎందుకంటే ప్రజలు సణుగుచూ మరియు పాపము చేయుచున్నారు, మరియు వారు సర్పముచేత కాటువేయబడి మరియు చనిపోవుచున్నారు; మరియు వారి పాపక్షమాపణ కొరకు, మరియు వారి వ్యాధినుండి స్వస్థత కొరకు అది పైకెత్తబడినది.

156 మరియు మన రక్షణ కొరకు మరియు మన స్వస్థత కొరకు, భౌతికమైన స్వస్థత కొరకు ఈనాడు అదే ఊట మనకు తెరవబడియున్నది. "ఏలయనగా ఆయన నిన్నా, నేడు, నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు."

157 మరియు ఆజ్ఞాపించబడి, దేవునియొక్క వాగ్దాన వాక్యము ద్వారా ఆ బండ కొట్టబడినప్పుడు, అది స్వచ్ఛమైన శుభ్రమైన నీటిని ప్రవహింపజేయుచున్నది; నిలువ ఉన్న నీరు కాదు——కాదు, కలుషితమైన నీరు కాదు, కానీ స్వయంగా దేవునియొక్క సన్నిధియైయున్నది. స్వచ్ఛమైన నీరు, మరియు త్రాగినవారందరినీ అది రక్షించినది. ఇప్పుడు అది సత్యమని మనకు తెలుసు, ఎందుకనగా పాత నిబంధనలో, ఒక సాదృశ్యముగా దానిని మనము చదివాము.

158 ఇప్పుడు, మీరు దానిని లాగనవసరంలేదు, పంపుకొట్టనవసరంలేదు, దానిలో చేరనక్కర్లేదు, దానిని ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకొనుటకు సెమినరీకి వెళ్ళనవసరంలేదు. అక్కడ దానిని ఎలా ఉపయోగించాలో వారు మీకు చెప్తారు, చూడండి, "ఓ, మంచిది, నీవు, నీవు పరిశుద్ధాత్మను పొందుకున్నట్లైతే, మేము దానిని నమ్ముతున్నాము, కానీ నీవు——నీవు దానిని ఈ విధంగా చేయము."

159 అయితే, మీరు చూడండి, దానిపై ఎటువంటి నియంత్రణ లేదు. పరిశుద్ధాత్మను మీరు ఉపయోగించరు; పరిశుద్ధాత్మయే మిమ్మల్ని ఉపయోగించుకుంటాడు, చూడండి. చూడండి, మీరు కాదు, పరిశుద్ధాత్మను

ఉపయోగించుటకు మీరు లేరు; పరిశుద్ధాత్మయే మిమ్మల్ని పట్టుకొనియున్నాడు. ఒక వరము అనేది, మీరు ఒక కత్తివంటిది తీసుకొని, మరియు దానితో ఒక పెన్సిలును చెక్కడం వంటిదేదో కాదు. అది మీకు మీరుగా దేవునిపై ఆనుకొని, మరియు పరిశుద్ధాత్మ మిమ్మల్ని ఉపయోగించుకొనునట్లు మిమ్మల్ని మీరు మార్గమునుండి తొలగించుకోవడమైయున్నది.

160 గమనించండి, వారు ఎన్నడూ దానిని పంపు కొట్టవలసిన అవసరం రాలేదు, లేదా "ఇప్పుడు మేము ఈ నీటిని ఎలా ఉపయోగించాలి?" అని అడుగవలసిన అవసరం వారికెన్నడూ రాలేదు. ఎందుకనగా, దానిని ఎలా ఉపయోగించుకోవాలో వారికి తెలుసు. వారు దప్పిగొన్నారు. దానితో ఏమి చేయాలో వారు ఎరిగియున్నారు.

161 మరియు ఒక పురుషుడు లేదా స్త్రీ, వారు ఏ మతబోధకు లేదా ఏ సంఘశాఖకు చెందియున్నాగాని, వారును అలాగే ఉంటారు. అతడు దేవుని కొరకు దప్పిగొనుచున్నయెడల, గత రాత్రి ఈ ఆంగ్లికన్ సహోదరుడు లేదా బ్రిటీష్ సహోదరుని వలె, అతడు తిరిగి సెమినరీ వద్దకు పరుగెత్తనక్కర్లేదు, తిరిగి వెనుకకు వెళ్ళి మరియు అతడు కలిగియున్న ఈ గొప్ప వరమును, భాషలు మాట్లాడుటను ఎలా ఉపయోగించాలని, అతడు దీనిని ఎలా చేయాలని ఆ మత పాఠశాలను అడగనక్కర్లేదు. ప్రారంభములోనే, వారతణ్ణి బయటకు తంతారు. చూశారా? అతడు దప్పిగొనుచున్నాడు, కావున దేవుడు అతణ్ణి నింపాడు. దానిలోని విషయమంతా అదియే. అది దప్పిగొనుటయైయున్నది, మరియు అప్పుడు ఆయన నింపుతాడు.

162 దానితో మీరు ఏమి చేయాలని, ఎవరో మీకు చెప్పేటటువంటి నియంత్రణ మీకు అవసరం లేదు. దేవుడు మీరు ఎలా చేయాలని ఆయన కోరుచున్నాడో, ప్రతీ వ్యక్తిని ఆ——ఆ విధంగానే నడిపిస్తాడు. నీకు నీవు ఒక——ఒక వ్యక్తివైయున్నావు, నీవు దేవునియొక్క భాగమైయున్నావు. ఎవ్వరూ నీ స్థానమును తీసుకోలేరు. మరియు ఎవరో ఒకరి దగ్గరకు వెళ్ళి మరి ఇప్పుడు, నేను, "దానితో దీనిని చేయవలసియున్నది," లేదా నేను "దానితో దానిని చేయవలసియున్నది," అని చెప్పాల్సిన అవసరమే లేదు. లేదు, అయ్యా. దేవుడు ఆయన కోరిన——విధంగా దానిని ఉపయోగిస్తాడు. మీరు దాహముతో ఉన్నప్పుడు, త్రాగవలెనని మాత్రం మీకు తెలుసు.

163 మరియు ఈ ఉదయము మీరు దప్పిగొనుచున్నట్లైతే, దాని నుండి త్రాగండి, మీరు చేయవలసినదంతా అదియే. వారి దాహమునకై దేవుడు ఒక మార్గమును ఏర్పాటు చేశాడు, దాహముతోనున్న పిల్లలు స్వయంగా ఆయనలో ఉచితముగా పాలివారగుటకైయున్నది. మరియు ఈ ఉదయమున, ఆకలిగొనుచూ దప్పిగొనుచున్న ప్రతి స్త్రీ పురుషుని కొరకు దేవుడు ఒక మార్గమును ఏర్పాటు చేసాడు. బహుశా ఎన్నడూ రక్షించబడని ప్రజలు, ఇక్కడ కూర్చొనియుండవచ్చు. రక్షింపబడుటకు చాలా దగ్గరలో ఉన్న ప్రజలు ఇక్కడ కూర్చొనియుండవచ్చును.

164 సంఘ సభ్యులుగా, ఇక్కడ కొందరు ప్రజలు కూర్చొనియుండవచ్చును, మీరు సరియైనదానిని చేయగోరుచున్నారు, కానీ మీరు ఒక తొట్టి నుండి త్రాగుచున్నారు. వారెన్నడూ ఈ సత్యములను మీకు చెప్పరు.

165 చేయవలసిన ఒకే ఒక్క విషయమేమిటంటే, దేవుని వాగ్దానమును తీసుకొని మరియు ఆ ఊట యొద్దకు రావడమైయున్నది, అప్పుడు ఆయన దాహమును తీరుస్తాడు. "ఈ ఊటయొద్ద నుండి త్రాగువాడు మరెన్నడూ దప్పిగొనడు."

166 ఇప్పుడు ఒక వ్యవస్థ ద్వారానో లేదా విద్య అనే ఒక తొట్టి ద్వారానో కాదు గాని, ఆయనయొక్క కృప ద్వారా ఈ నీటిని పొందుకున్న తన——తన ప్రజలను, ఆయన ఎలా——ఎలా విడిపించాడో గమనించండి. ఆయన వాక్యము, జీవము-నిచ్చు సాధనమైయున్నదని ఆయన నిర్ధారిస్తాడు. మీరు ఆ వాక్యమును మరియు ఆయన నీటిని తీసుకున్నప్పుడు, మీరు జీవాన్ని పొందుకున్నారని ఇక్కడ ఎంతమందికి తెలుసు, మీరు జీవమును పొందుకున్నారని మీకు తెలుసా?

167 సరే, ఉదాహరణకు, మనము, కేవలం ఒకటి, లేదా రెండు సందర్భాలను తీసుకుందాము, మరియు తరువాత ఒక క్షణంలో నేను ముగించబోవుచున్నాను. నేను——నేను ఎక్కడో ఆ గుండీని కలిగియున్నట్లున్నది. అయితే గమనించండి. నేను మాట్లాడుతూనే ఉంటాను, కాని అలా చేయాలని నా ఉద్దేశ్యం కాదు. చూడండి, ఒక ఉదాహరణ కొరకు, కేవలం కొందరు ప్రజలను తీసుకుందాము.

168 యాకోబుయొక్క తొట్టి వద్ద, తవ్వించిన ఒక బావి వద్దనున్న ఆ స్త్రీని తీసుకొందాము. అక్కడ ఆమె కూర్చొనియున్నది. ఆమె నీళ్ళు చేదుకొనుటకు ఎక్కడికైతే వస్తుందో అటువంటి ఈ తొట్టిని మాత్రమే, ఆ స్త్రీ ఎరిగియున్నది. మరియు అక్కడ ఆ చిన్న దృశ్యములో, బావిని ఆనుకొని, అక్కడ ఒక పురుషుడు, ఒక యూదుడు కూర్చునియుండుటను ఆమె కనుగొన్నది. మరియు ఆమె ఒక సమరయురాలైయున్నది, అది సుఖారు పట్టణమైయున్నది. మరియు ఈ మనుష్యుడు, ఈ యూదుడు, ఈ స్త్రీతో "నాకు దాహమునకిమ్ము," అని చెప్పి, ఒక అసాధారణమైన మాటను పలకడాన్ని మనము కనుగొంటాము.

169 ఇప్పుడు ఆమె ఇట్లన్నది, "మనము విభాగించబడినవారము. నీవు ఒక యూదుడవైయ్యుండి మరియు నేను ఒక సమరయురాలనైయ్యుండగా; నీవు నన్ను, అటువంటి ఒక ప్రశ్న అడగటం సరికాదు."

170 అందుకాయన ఇట్లన్నాడు, "కానీ నీవు ఎవరితో మాట్లాడుచున్నావన్నది నీవు ఎరిగియుంటే, నీవే నన్ను దాహమునకిమ్మని అడుగుతావు, మరియు నీవు దీనిని త్రాగుటకు ఈ తొట్టివద్దకు రావలసిన అవసరంలేకుండా నీయందే ఉబుకుచుండు ఒక నీటి బుగ్గవలె ఉండుటకు; నేను నీకు జలములను ఇచ్చెదను." ఇది సత్యమని ఋజువు చేయబడుటను ఆమె కనుగొన్నప్పుడు గమనించండి!

171 ఇప్పుడు, మొదట, ఏ మనుష్యుడైనా దానిని చెప్పియుండగలడు. అయితే ఆమె ఇట్లన్నది, "యెరూషలేములో ఆరాధించండి అని నీవు చెప్తావు, మరియు మేమేమో ఈ పర్వతము మీద ఆరాధిస్తాము."

172 ఆయన ఇట్లు చెప్పాడు, "రక్షణ యూదుల నుండియే కలుగుచున్నది. మేమేమి నమ్ముచున్నామో మాకు తెలుసు. అయితే," ఇట్లన్నాడు, "నన్ను నీకు ఒక విషయమును చెప్పనిమ్ము," ఈ విధంగా అన్నాడు, "ఈ పర్వతము మీద కాదు, లేదా యెరూషలేములోను కాదు. ఏలయనగా మనుష్యుడు ఆత్మతోను సత్యముతోను దేవుని ఆరాధించు కాలమొకటి వచ్చుచున్నది, ఏలయనగా అట్టివారే కావలెనని తండ్రి వెదకుచున్నాడు." ఆయన ఇట్లన్నాడు, "వెళ్ళి నీ భర్తను

తీసుకొని ఇక్కడికి రమ్ము." గమనించండి, ఇక్కడే అది దానిని ఋజువు చేసినది. ఆమె ఏ ఊట వద్దనున్నదో ఇక్కడ చూపించబడినది. ఇట్లన్నాడు, "వెళ్ళి నీ భర్తను తీసుకొని ఇక్కడికి రమ్ము,"

"నాకు ఎటువంటి భర్త లేడు," అని ఆమె చెప్పినది.

173 ఆయన ఇట్లన్నాడు, "నీవు నిజమే చెప్పితివి." చూడండి, "వెళ్ళి నీ భర్తను తీసుకురా," అంటూ, ఆయన ఆమెను అడిగినదానికి అది పూర్తి విరుద్ధంగా ఉన్నది.

ఇట్లు చెప్పినది, "నాకు పెనిమిటి లేడు."

174 ఇట్లన్నాడు, "నీవు నిజమే చెప్పితివి." ఇంకా ఇట్లన్నాడు, "ఎందుకనగా నీకు ఐదుగురు పెనిమిట్లున్నారు, ఇప్పుడున్నవాడు నీ వాడుకాదు."

175 ఆ స్త్రీని గమనించండి, ఆ దినమున ఉన్నట్టి యాజకులకు ఆమె ఎంత భిన్నంగా ఉన్నది కదా! ఆ దినమున ఉన్నటువంటి యాజకులు అదే కార్యము జరుగుటను చూసి, మరియు ఇట్లన్నారు, "అది ఒక దయ్యము, ఒక టెలిపతి, లేదా——లేదా ఒక బయెల్జెబూబు." చూడండి, వాక్యము దానిని వాగ్దానము చేయుటను చూడటంలో వారు విఫలమయ్యారు.

176 అయితే ఆ చిన్న స్త్రీ మాత్రం ఆ యాజకులందరికంటెను లేఖనములను బాగుగా ఎరిగియున్నది. ఆమె ఇట్లన్నది, "అయ్యా, నీవు ఒక ప్రవక్తవని నేను గ్రహించుచున్నాను. మలాకీ నుండి, నాలుగు వందల సంవత్సరాలుగా మాకు ఒక్క ప్రవక్త కూడా లేడు. అయితే," ఇంకా ఇట్లన్నది, "మేము ఒకరి కొరకు ఎదురు చూసాము, మరియు మెస్సీయా అను ఒకరు వచ్చుచున్నాడని మేము ఎరిగియున్నాము. మరియు ఆయన వచ్చినప్పుడు, ఆయన చేసేది ఇదేయైయున్నది."

యేసు ఇట్లన్నాడు, "నేనే ఆయనను." ఆమేన్.

177 మీరు గమనించారా, యాకోబు తొట్టి వద్ద ఆమె తన కడవను వదలిపెట్టి, నీటి బుగ్గతో నింపబడి; పట్టణములోకి పరుగెత్తినది! అది పరిపూర్ణముగా నిర్ధారించబడుటను ఆమె చూసినది, మరియు ఆయనే ఆ జీవపు ఊటయైయున్నాడు. ఆమెను మీకు పరిచయం చేయనివ్వండి. ఆయన జీవపు వాక్యమైయున్నాడని ఋజువు చేయబడినప్పుడు; ఆమె దానిని విడిచిపెట్టినది. ఆమె దానిని విడిచిపెట్టినది; మరియు అరణ్యములో కొట్టబడిన అదే బండ, అప్పుడు అక్కడ ఉన్నదని ఋజువు చేయబడుటను ఆమె కనుగొన్నది.

178 నన్ను దీనిని చెప్పనివ్వండి, మనము ఎవరి గురించియైతే ఇంతగా మాట్లాడుకొనుచున్నామో, గడిచిన దినములలో ఉన్న అదే దేవుడు, ఆయన ఇప్పుడు ఇక్కడున్నాడు; ఏదో ఒక వేదాంత సంబంధమైన అవగాహన ద్వారా కాదు గాని, ఈ అంత్య దినములయందు ఆయన తన సంఘము మీద పరిశుద్ధాత్మను కుమ్మరిస్తాడన్న విషయమై ఆయనయొక్క నిర్ధారణను గూర్చిన వ్యక్తిగత గ్రహింపువలనైయున్నది. ఆయన "నేను ఉంటిని" కాడు. ఆయన ఇంకను "నేను ఉన్నవాడను" అయ్యున్నాడు, ఎల్లప్పుడూ, ప్రస్తుత కాలము.

179 అప్పుడు ఆ తొట్టి దాని రుచిని కోల్పోయినది. మరియు పరిశుద్ధాత్మ బాప్తిస్మము ద్వారా, దేవుని శక్తిలోనికి పడిన ప్రతి మనుష్యునికి ఆ విధంగానే

జరుగుతుంది, సంఘశాఖ పద్ధతులు వాటి రుచిని కోల్పోతాయి. ఆ కంపుకొట్టే కప్పలు, మరియు బల్లులు, మరియు పురుగులు, మరియు మొదలగువాటిని మీరు ఇక ఎంతమాత్రము కోరుకొనరు. మీరు స్వచ్ఛమైన తాజా ఊటనుండి త్రాగుచున్నారు, దేవునియొక్క వాక్యము, మీ అంతరాత్మలో ప్రతీ ఘడియలోను తాజాగా ఉబుకుచున్నది. ఇప్పుడూ అంతే, వాక్యము సత్యమని ఋజువు చేయబడినప్పుడు, రుచిచూసి మరియు అది నిజమో కాదో చూడండి.

180 ఆ తొట్టి బాగానే పనిచేసినప్పటికి, దాని సమయములో అది బాగానే పనిచేసినది; అయితే, మీరు చూడండి, ఆత్మ సంబంధమైన పానము కొరకు, జీవపు ఊటయే అక్కడ ఉన్నది కానీ, యాకోబు బావి ఇక ఎంత మాత్రము కాదు. ఆ బావిలోనుండి వారు త్రాగినట్లైతే, ఏమిటి, అది బాగానే ఉంటుందని, వారు అనుకున్నారు; కానీ ఇప్పుడైతే స్వయంగా ఆ జీవపు ఊటయే అక్కడ కూర్చొనియున్నది.

181 ఇప్పుడు మనము కలిగియున్న వ్యవస్థలు మరియు సంఘసంస్థలు మనకు అవసరం లేదు. మనము అంత్యకాలంలో ఉన్నాము. మరియు ఈ అంత్యకాలములో, దేవుడు తాను చేయబోవు కార్యములను వాగ్దానము చేశాడు. మరియు అది అక్షరాలా నెరవేర్చబడుటను, మనము చూస్తున్నాము. బలమైన సైన్యాధ్యక్షుడు, నిలబడి, వణుకుతూ, మరియు, "ఏదో జరుగబోవుచున్నది," అని వారు చెప్పడాన్ని మనం వింటున్నాము. ఏదో జరుగుబోవుచున్నదని పరిశుద్ధాత్మ మనల్ని హెచ్చరించుటను మనము అనుభూతి చెందుచున్నాము. ప్రతీది క్రమములో ఉంచబడుటను మనము చూస్తున్నాము. అటువంటప్పుడు, ఆ వ్యవస్థను విడిచిపెట్టి మరియు ఊటయొద్దకు రండి. అవును, అయ్యా.

182 దానియొక్క ఉద్దేశ్యమును నెరవేర్చినది, కానీ ఇప్పుడు అది ఆ ఊటను ముఖాముఖిగా ఎదుర్కొంటున్నది.

183 యోహాను 7:37-38లో, పర్ణశాలల పండుగలో అంత్యదినమున యేసు ఇట్లన్నాడు (ఆయన ఏమి చెప్పాడు?), "ఎవడైనను దప్పిగొనినయెడల, నా యొద్దకు వచ్చి, దప్పి తీర్చుకొనవలెను." సరిగ్గా వేదపండితుల గుంపు మధ్యనే ఆయన చెప్పాడు! "ఎవడైనను దప్పిగొనినయెడల, నా యొద్దకు వచ్చి, దప్పి తీర్చుకొనవలెను. ఏలయనగా లేఖనములు చెప్పినట్లు, వాని కడుపులోనుండి జీవజలనదులు పారును."

184 ఆయనే ఆ జీవపు ఊటయైయున్నాడు. ఈనాడు ఆ ఊటనే ప్రజలు త్రోసివేసారు. మతాచారము కొరకు, వారు ఆ జీవజలపు ఊటనే త్రోసివేసారు. నన్ను మిమ్మల్ని ఆయనకు పరిచయం చేయనివ్వండి. ఆయన, నాకైతే-- -మరి నేను ముగించుచున్నాను.

185 ఆయన, నాకైతే, అరణ్యములో వారు చనిపోవుచున్నప్పుడు, హాగరు మరియు ఆ బిడ్డయొక్క ప్రాణమును రక్షించిన ఆ ఊటయైయున్నాడు.

186 యెషయా 32లోని ఆ బండ ఆయనేయని నేను నమ్ముచున్నాను, అలసట పుట్టించు దేశమున బండ ఆయనే. గాలితుఫానులో ఆశ్రయము ఆయనే.

187 జెకర్యా 13, పాపమును పరిహరించుటకై, దావీదు సంతతి కొరకు తెరవబడిన ఆ ఊట ఆయనే. అది ఆయనే అని నేను నమ్ముచున్నాను. మీరు నమ్మడంలేదా?

188 కీర్తనలు 36:9 లో, ఆయన దావీదుయొక్క జీవపు ఊటయైయున్నాడు. ఆయన దావీదుయొక్క శాంతికరమైన జలములైయున్నాడు, మరియు పచ్చిక భూమియైయున్నాడు. దావీదుకు, ఆయనే ఆ వాగులోని నీరుయైయున్నాడు.

189 ఆదికాండము 17లో, ఆయన అబ్రాహాముకు పాలిచ్చుచున్న రొమ్ముయైయున్నాడు, ఎల్ షద్దాయి. అయితే అతని జీవము అతనిలోనుండి వెళ్ళిపోయినప్పుడు, ఇంకనూ అతడు. . .దేవుడు చెప్పాడు.

190 "వంద సంవత్సరాలుగల ఒక మనుష్యుడు, ఈ కార్యము ఎలా జరుగుతుంది? నేను వృద్ధుడను, నా భార్య వృద్ధురాలు, ఈ సంగతులు ఎలా జరుగుతాయి?"

191 ఆయన ఇట్లన్నాడు, "నేను ఎల్ షద్దాయిని." ఇప్పుడు, ఎల్ అనగా "ఏకైక," మరియు——మరియు షద్దాయి అనగా "రొమ్ము," షద్దాయి బహువచనమై యున్నది, దాని అర్థము "నేను రొమ్ములు గల దేవుడను."

192 ఆందోళన చెందుతూ మరియు వ్యాధినపడి, మరియు తన బలమంతా కోల్పోయిన ఒక చిన్న బిడ్డ, తల్లి రొమ్ముపై ఆనుకొని పాలు త్రాగుతూ తిరిగి తన బలమును పొందుకుంటున్నట్లుగా ఉన్నది. ఖచ్చితంగా. అంతే కాదు. . .తాను పాలు త్రాగుతున్నప్పుడు, ఆ బిడ్డ ఇక ఎంత మాత్రము ఆందోళన చెందదు. తల్లి రొమ్ము వద్ద, తిరిగి తన బలమును పొందుకుంటున్నప్పుడు ఆ బిడ్డ సంతృప్తిగా ఉంటుంది.

193 మరియు "ఈ వాగ్దానము మీకును, మీ పిల్లలకును, మరియు దూరస్థులందరికిని అనగా ప్రభువైన మన దేవుడు, తనయొద్దకు పిలిచిన వారందరికి చెందును," అనే దేవుని వాగ్దానమును తన హృదయములోనికి తీసుకునే ఏ మనుష్యుడికైనా అట్లే ఉంటుంది, మరియు సరిగ్గా దానికి ఆనుకొని మరియు మీ బలమును తిరిగి పొందుకోండి. ఆందోళన చెందుతున్న బిడ్డా, దానిని నమ్ముము! అది విశ్వాసులకేయై యున్నది.

194 విశ్వాసియగు కవికి, కవులు వ్రాసిన అనేక పాటలను నేను ఇప్పుడు గుర్తుచేసుకోగలను. వారిలో ఒకరు ఒకసారి ఈ విధంగా చెప్పారు, ఆయన:

ఇమ్మానుయేలు నరముల నుండి తీయబడిన రక్తముతో
నిండియున్న,
ఒక ఊట కలదు,
పాపులు ఆ ఊటలో మునిగినప్పుడు,
వారి దోషపు మరకలన్నిటినీ పోగొట్టుకొందురు.

చనిపోవుచున్న ఆ దొంగ తన దినములో
ఆ ఊటను చూచుటకు సంతోషించాడు;
అతని వలె నీచముగా ఉన్న నేను కూడా, అక్కడే,
నా పాపములన్నిటిని కడుగుకొందును గాక.

మరియు పారుచున్న నీ గాయములు అందించే ఆ
ప్రవాహమును
విశ్వాసము ద్వారా నేను చూసినప్పటినుండి,
విమోచనా ప్రేమయే నా గానమైనది,
మరియు నేను చనిపోవువరకు అది అలాగే ఉంటుంది.

195 నాకైతే, ఆయన వాక్యమునకు వ్యతిరేకమైన ప్రతిదాని నుండి, మనల్ని వేరుచేయునట్టి వేరుపరచు వాక్యపు జలములైయున్నాడు. ఆయన అదే ఊటయైయున్నాడని నేను నమ్ముచున్నాను. అవును, అయ్యా. అది, మనుష్యుల-చేత చేయబడిన తొట్లనుండి నన్ను వేరుచేసి, జీవజలపు ఊటయొద్దకు నడిపించినది ఆ జలములే. ఓ, స్నేహితుడా, నేను... ఆయన మనకు ఏమైయున్నాడన్న ఆ—ఆ సంగతులను, మనమింకా చెప్పుకుంటూ పోవచ్చును! ఆయన ఆల్ఫా, ఓమెగా యైయున్నాడు. ఆయనే అదియు, ఆయనే అంతమునైయున్నాడు. ఆయన ఉండినవాడు, ఉన్నవాడు, మరియు రాబోవువాడైయున్నాడు. అతడు దావీదుయొక్క వేరు మరియు చిగురైయున్నాడు. ఆయన ఉదయ నక్షత్రమైయున్నాడు. ఆయన నా సమస్తమైయున్నాడు.

196 మరియు, సహోదరుడా, సహోదరీ, నీవు ఒక—ఒక...మీ జీవితమంతా, మనుష్యులు-చేసిన ఈ చిన్న తొట్టినుండే మీరు త్రాగుతున్నయెడల, ఈ ఉదయం ఆ తొట్టిని విడిచిపెట్టి ఈ ఊట యొద్దకు ఎందుకు రాకూడదు?

197 ఒక్క క్షణం మన తలలు వంచుకుందాము. మీ తలలు వంచియుండగా... [ఒక సహోదరి మరొక భాషలో పాడటం ప్రారంభించినది. టేపుపై ఖాళీ ఉన్నది—సంపా.] ...నా అభిప్రాయ ప్రకారంగా, వేదిక పిలుపు. ఇప్పుడు ఎంతమంది?

198 నేను—నేను చాలా కంగారుపడ్డాను, నేను—నేను మిమ్మల్ని చాలా సేపు ఉంచుచున్నందుకు, అది నన్ను నా వర్తమానమును ముక్కలు చేసేటట్లుగా చేసినది. అయితే మీరు నా భావమును ఎరుగునట్లు పరిశుద్ధాత్మ కోరుచున్నాడని నేను నమ్ముచున్నాను. చూడండి, ఈ దినమున దేవుడితో సరి చేసుకొనుటకంటే ప్రాముఖ్యమైనది మరేదియు లేదు; చూడండి, మన విందులు గాని, ఇంకా అవేమైనప్పటికీ, ఏమైనగాని అంతే. ప్రభువు ఇక్కడ ఉన్నాడు. ఇప్పుడు, ఈ సమయం వరకు, నా జీవితంలో నేను ఒక్కసారి మాత్రమే దానిని విన్నాను.

199 ఇప్పుడు ఎంత..."ఎంతమంది" కాదు, ఇక్కడున్న మీరందరు. దానిలోనుండి త్రాగాలని ఆశపడుచూ ఇక్కడున్న మీరందరూ, ప్రార్థన కొరకై, కేవలం ఒక్క నిమిషం నిలబడండి. దేవుడు మిమ్మల్ని దీవించును గాక. ప్రభువు మిమ్మల్ని దీవించును గాక.

200 ఇప్పుడు ఇక్కడున్న మీలో, ఇప్పుడు నిలబడియున్న మీలో ఎంతమంది, ఈ విధంగా చేయి పైకెత్తి, ఇట్లు చెప్పుదురు, "దేవా, నా మీద కదలాడుము, నన్ను నింపుము, ఈ ఊటలోనుండి నన్ను త్రాగనిమ్ము. మరియు సరియైనదానిని నేను చేయలేదు, అయితే అందుకొరకు నన్ను నీవు క్షమించాలని నేను—నేను కోరుకుంటున్నాను. నీవు నా పాపములు కడిగివేయాలని నేను కోరుకుంటున్నాను. మరియు ఈ దినము నుండి, నన్ను—నన్ను—నన్ను, కేవలం..."? కేవలం చూడుము! మై!

> ఇమ్మానుయేలు నరముల నుండి తీయబడిన రక్తముతో
>   నిండియున్న,
> ఒక ఊట కలదు,
> మరియు పాపులు ఆ ఊటలో మునిగి,

వారి దోషపు మరకలన్నిటినీ పోగొట్టుకుంటారు.
వారి దోషపు మరకలన్నిటినీ పోగొట్టుకుంటారు,
వారి దోషపు మరకలన్నిటినీ పోగొట్టుకుంటారు;
మరియు పాపులు ఆ ఊటలో మునిగి,
వారి దోషపు మరకలన్నిటినీ పోగొట్టుకుంటారు;

201 ఇప్పుడు అది, క్రైస్తవ విశ్వాసియైన మీరు, క్రీస్తును మీ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించి, మరి అయినను మీరు ఇంకా...ఇప్పుడు మీరు అంగీకరించనట్లైతే, అదియే ఊటయైయున్నది. నాకు తెలిసిన ఒకే ఒక్కటి ఏదనగా ఇమ్మానుయేలు నరములనుండి వచ్చిన ఆ ఊటయేయైయున్నది. ఇప్పుడు, మరి ఇక్కడున్న మీలో చాలామంది ఒకవేళ...

202 కోడిపిల్లలతో కలిసి పశులపాకలో నడుస్తున్న ఈ చిన్న పక్షిరాజు గురించి గతరాత్రి నేను మాట్లాడుచున్నదానివలెనే అది ఉన్నది. మరియు దానికి కోడిపిల్లలు తప్ప మరొకటి తెలియదు, కానీ కోడిపిల్లల కంటే భిన్నముగా ఉన్న విషయమేదో దానిలో ఉన్నదని దానికి తెలుసు. మరియు పిదప దాని తల్లి దానిని వెదకుతూ వచ్చినది, మరియు అది పైనుండి కేక వేసినది. అది ఒక పక్షిరాజు పిలుపైయున్నది. చూడండి, ముందు, అసలు అది ఒక పక్షిరాజుయై ఉండవలసియున్నది, లేదా అది ఆ పిలుపును ఎన్నడూ గుర్తించియుండేది కాదు. చూడండి, అది...

203 మొలకెత్తినది, ఒకటి అక్కడ ఉండవలసియున్నది, లేదా అదెన్నడూ జీవమును ఉత్పత్తి చేయలేదు. మరియు విత్తనము, అనగా దేవునియొక్క వాక్యము, మీలో ఉన్నయెడల, దానిని మొలకెత్తించి మరియు దానిని మీకు ఒక వాస్తవముగా చేయుటకు పరిశుద్ధాత్మ ఇప్పుడు ఇక్కడ ఉన్నాడు.

204 ఇక్కడున్న వారిలో ఎంతమంది పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకోలేదు, మీరు మీ చేతులను పైకెత్తగలరా? అంతటా, ప్రతిచోట, కేవలం నిజంగా యధార్థంగా ఉండండి, మీరు పరిశుద్ధాత్మను పొందుకోకయుండి, మరియు పొందుకోవాలని కోరుచున్నయెడల, మీ చేతిని పైకెత్తండి. మీరు ఎక్కడున్నా సరే, కేవలం ఒక్క క్షణం, కేవలం మీ చేతిని పైకెత్తియుంచండి.

205 ఇప్పుడు నిలబడియుండి, వారివైపు చూస్తున్న మీరు, ఎవరైనా వారిపైన చేతులుంచాలని నేను కోరుచున్నాను.

206 దానిని పొందుకోవాలని కోరుచున్న మీలో ప్రతియొక్కరిని సరిగ్గా ఇప్పుడే పరిశుద్ధాత్మ నింపుతాడని నేను నమ్ముచున్నాను. ఇప్పుడు అక్కడ భోజనశాలలో ఉన్న ఆహారం గురించి ఆలోచించకండి. ఇక్కడున్న ఈ ఆహారం గురించి మనం ఆలోచించుదాము. ఇదే అసలైనది. ఇదియే జీవము. చూడండి, ఇదియే జీవమైయున్నది.

207 ఇప్పుడు మీలో ప్రతియొక్కరు, నేరుగా ప్రక్కకు తిరిగి, మరియు ఒకరిపై మరొకరు చేతులుంచుకోండి. "మరియు వారి మీద వారు తమ చేతులుంచిరి!" ఇప్పుడు మీరు మీ చేతినుంచిన ఆ వ్యక్తి కొరకు మీరు ప్రార్థించాలని నేను కోరుచున్నాను...

208 ఇప్పుడు బయటకు వెళ్ళడం గురించి ఆలోచించకండి. మరిదేని గురించి కూడా ఆలోచించకండి. సరిగ్గా ఇప్పుడు, ప్రతి వ్యక్తిని నింపుటకు పరిశుద్ధాత్మ ఇక్కడ

ఉన్నాడు, అనుదాని గురించి ఆలోచించండి. మీ హృదయాన్ని తెరవండి, తొట్టి నీరంతటినీ బయట పారవేయండి, మరియు ఇట్లు చెప్పండి, "ఓ జీవపు ఊటా, నాలోనికి రమ్ము. ఓ ప్రభువైన దేవా, నీ మంచితనము మరియు కనికరముతో, నన్ను నింపుము."

209 ప్రభువైన యేసూ, ఎండిపోని ఊటా! దేవా, నీవు వారిలో ప్రతియొక్కరిని నింపుతావని నేను ప్రార్థిస్తున్నాను. పరిశుద్ధాత్మ ఇక్కడ కుమ్మరించబడును గాక. దేవా, మేము మరిదేని గురించియైనా పూర్తిగా మర్చిపోవలెనని నేను ప్రార్థిస్తున్నాను; తద్వారా సరిగ్గా ఇప్పుడే, పరిశుద్ధాత్మ మా మధ్యన కుమ్మరించబడి, ప్రతి చోటనుండి, ఆ జీవజలములను, మాకు ఉచితముగా అనుగ్రహించును గాక. ఓ దేవా, దానిని అనుగ్రహించుము. ప్రార్థన మరియు ఆ—ఆ పాట కొనసాగుతూ, మమేకమౌతుండగా, ప్రభువా, అది నీ సన్నిధియని, నీ దైవిక సన్నిధియని ఎరిగినవారమై, మేము ఆ ఊటయొద్దకు రావాలని కోరుచున్నాము. ఆ నిజమైన, అసలైన పరిశుద్ధాత్మ బాప్తిస్మము మాకు కావాలి. ప్రభువా, ఈ ప్రజలు దాని కొరకు ప్రార్థిస్తున్నారు. సరిగ్గా ఇప్పుడు ఈ క్షణమే, వారు దేవునియొక్క మంచితనముతో నింపబడవలెనని, నేను ప్రార్థిస్తున్నాను. ఓ దేవా, దానిని అనుగ్రహించుము. నీ పిల్లలయొక్క ప్రార్థనను ఆలకించుము. నీవు వారి మీదికి వచ్చుదువు గాక, దేవునియొక్క శక్తి, మరియు పరిశుద్ధాత్మ, వారిపై వీచును గాక. దేవా, దానిని అనుగ్రహించుము.

210 ఓ, సేదదీర్చినందుకు, మరియు మా మధ్య నిలబడియున్న, బలిష్ఠుడైన పరలోకపు దేవునియొక్క సన్నిధి కొరకు మేము నీకు ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించుచున్నాము! ప్రభువా, సరిగ్గా ఈ మధ్యాహ్నవేళలో, మమ్మల్ని పోషించుము! ప్రభువా, మాకు నీ బల్లయొద్ద నుండి ఆహారము కావలెను. ప్రభువా, సరిగ్గా ఇప్పుడే, మమ్మల్ని పోషించుము. మా జీవితాలలో, పరిశుద్ధాత్మతో మమ్మల్ని పోషించుము. ఎండిపోయి ఆకలితోనున్న మా అంతరాత్మలు దప్పిగొనుచున్నాయి. ఆ పాటయొక్క అనువాదంలో నీవు ఇట్లు చెప్పావు, "అది ఎండిన నేలమీద నీళ్లను కుమ్మరిస్తుంది." ప్రభువా, దానిని జరుగనిమ్ము. నీ పిల్లల హృదయాలలో నీయొక్క మాటలు ప్రత్యక్షపరచబడును గాక. "ఎండిపోయి, పొడిగానున్న నేల మీద నీళ్ళు." నిత్యుడగు దేవా, నీ దాసుని ప్రార్థన ఆలకించి, మాకు ఆ ఆశీర్వాదమును అనుగ్రహించుము. ఆమేన్.

ఓ, నేను యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో,

211 ఇప్పుడు ఆయనను అలాగే స్తుతిస్తూ ఉండండి. పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్నాడని, కనుగొనండి. మీరు దానిని పొందుకోకపోతే, అది మీ తప్పే అవుతుంది.

...నేను యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో,

"నీవు వీటికంటే నన్నే ఎక్కువగా ప్రేమిస్తున్నావా?"

...యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో,
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను.

ఓ, నేను యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో...(దేవునికి స్తుతి కలుగును గాక!)

ఓ, నేను యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో...(ఆయన సరిగ్గా ఈ క్షణములోనే వస్తే ఏమౌతుంది?)
ఓ, నేను యేసును ఎంతగా ప్రేమిస్తున్నానో,
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను.

నేను ఆయనను ఎన్నడూ విడిచిపెట్టను,
నేను ఆయనను ఎన్నడూ విడిచిపెట్టను,
నేను ఆయనను ఎన్నడూ విడిచిపెట్టను,
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను.

యేసు నాకు, అద్భుతము, అద్భుతము,
ఆలోచన కర్త, సమాధానకర్తయగు అధిపతి, ఆయన బలవంతుడైన దేవుడు;
ఓ, నన్ను రక్షించి, సమస్త పాపము నుండి మరియు అవమానము నుండి నన్ను కాపాడుచున్నాడు,
నా విమోచకుడు అద్భుతమైనవాడు, ఆయనను స్తుతించు...

212 ఇప్పుడు మనము ఆయనకై దానిని పాడుదాం!

యేసు నాకు, అద్భుతము, అద్భుతము,
ఆలోచన కర్త, సమాధానకర్తయగు అధిపతి, ఆయన బలవంతుడైన దేవుడు;
ఓ, నన్ను రక్షించి, సమస్త పాపము నుండి మరియు అవమానము నుండి నన్ను కాపాడుచున్నాడు,
నా విమోచకుడు అద్భుతమైనవాడు, ఆయన నామమును స్తుతించండి!

213 దానిని అనుభూతి చెందేవారందరూ, "ఆమేన్" అని చెప్పండి. [సంఘము "ఆమేన్" అని చెప్పుచున్నది—సంపా.] ఓ, హల్లెలూయా! పరిశుద్ధాత్మను పొందుకొని ఇప్పుడు కొందరు ప్రజలు రావడాన్ని, నేను చూస్తున్నాను.

ఒకప్పుడు నేను తప్పిపోయాను, ఇప్పుడు నేను కనుగొనబడ్డాను, శిక్షావిధినుండి విడుదల పొందాను,
యేసు విడుదలను మరియు పూర్తి రక్షణను అనుగ్రహిస్తాడు;
ఓ, నన్ను రక్షించి, సమస్త పాపము నుండి మరియు అవమానము నుండి నన్ను కాపాడుచున్నాడు,
నా విమోచకుడు అద్భుతమైనవాడు, స్తుతి...

ఇప్పుడు మనము మన చేతులను పైకెత్తి మరియు నిజముగా స్తుతి-...

ఓ, యేసు నాకు, అద్భుతము, అద్భుతము,
ఆలోచన కర్త, సమాధానకర్తయగు అధిపతి, ఆయన బలవంతుడైన దేవుడు;
ఓ, నన్ను రక్షించి, సమస్త పాపము నుండి మరియు అవమానము నుండి నన్ను కాపాడుచున్నాడు,

నా విమోచకుడు అద్భుతము, ఆయన నామమును స్తుతించండి!

214 మీరు ఆయనను ప్రేమిస్తున్నారా? ఓ, అద్భుతం! ఎక్కడైతే పాపులు, మనుష్యులను గూర్చియు, శిక్షావిధిని గూర్చియు భయమంతటినీ కోల్పోయి కేవలం ఆయనలో స్వేచ్ఛగా ఉంటారో, అటువంటి రక్తముతో నిండియున్న ఆ ఊటకు స్తుతి కలుగును గాక. హల్లెలూయా! ఓ, మై, అది నిజంగా ఎంతో అద్భుతం!

215 ఇప్పుడు మనము దానిని మరలా పాడుచుండగా మనము, మెథడిస్టు, బాప్టిస్టు, క్యాథలిక్కు, ప్రెస్బిటేరియను అనువారందరూ, ఎవరైనప్పటికీ, “యేసు నాకు, అద్భుతమైనవాడు” అను దీనిని పాడుచుండగా, మనము ప్రక్కకు తిరిగి మరియు ఒకరితో ఒకరము కరచాలనము చేద్దాము, పాతకాలములోవలె మంచిగా కలిసి-పోవుటను కలిగియుందాము. మీకు తెలుసా, నేను, నేను దానినే ఇష్టపడతాను. రండి, మనము అలా చేస్తుండగా ఇప్పుడు మనము దానిని పాడుదాము.

ఓ, యేసు నాకు, అద్భుతము, అద్భుతము,

216 [సహోదరుడు డీమస్ షకారియన్ సహోదరుడు బ్రెన్హామ్ గారితో మాట్లాడుచున్నాడు, “బ్రెన్హామ్ సహోదరుడా, ప్రెసిడెంట్ జాన్సన్ గురించి నాకు ఇప్పుడే ఒక వార్త వచ్చినది, గుండెపోటుతో ఆసుపత్రికి పరుగెత్తాడు, మరియు బహుశా మనము అతని కొరకు మరియు మన దేశం కొరకు ప్రార్థించవలసియున్నదేమో.” “మనము ఒక్క నిమిషము ఆగుదాము,” అని ఎవరో అన్నారు.—సంపా.]

...యేసు, అద్భుతము, (అది నిజము.)
ఓ, ఆలోచన కర్త, సమాధానకర్తయగు అధిపతి,

217 [సహోదరుడు షకారియన్ మరలా సహోదరుడు బ్రెన్హామ్ గారితో మాట్లాడుచున్నాడు, “నన్ను మన్నించండి, మరలా నన్ను మన్నించండి, ఒక్క నిమిషము మీరు క్రిందకు దిగుతారా?” సహోదరుడు ఎర్ల్ ప్రికెట్ పాటలు పాడుటలో సంఘమును నడిపిస్తున్నాడు, అద్భుతము. టేపుపై ఖాళీ ఉన్నది. సంఘము *ఒక జీవ నది కలదు* అని పాడుచున్నది. టేపుపై ఖాళీ ఉన్నది—సంపా.]

బైబిలు గ్రంథము ఇట్లు చెప్పినది, “అధికారుల కొరకు ప్రార్థించండి.”

218 మా పరలోకపు తండ్రీ, మా దేశ నాయకుడైన, మా అధ్యక్షుని కొరకు అత్యవసరతతో మేము నిలబడియున్నాము. ప్రభువా, ఇది అతనికి ఎన్నడూ తెలియకపోవచ్చును, అయితే నీవు దీనిని ఎరిగియున్నావు. అతడు నీయందు విశ్వాసియని చెప్పుచుండగా, నేను సహోదరుడు జాన్సన్ కొరకు ప్రార్థిస్తున్నాను. మరియు తండ్రీ, ఒక గుండెపోటు, అతడిని తాకినదని, మేము గ్రహించుచున్నాము. దేవా, అతని ప్రాణమును కాపాడమని, నేను ప్రార్థిస్తున్నాను. ఎలాగైనా, సరిగ్గా ఇప్పుడు మేము ఒక—ఒక జాతీయ సంక్షోభంలో ఉన్నాము. మరియు ప్రభువా, నీ ఆత్మను అతనిపైకి రానిమ్ము. మరియు సరిగ్గా ఇప్పుడు, ఆసుపత్రిలో గాని లేదా అతడు ఎక్కడున్నా గాని, మరియు నీ ఆత్మ ఆ వాల్టర్ రీడ్ ఆసుపత్రిలోకి దిగివచ్చి, అతని శరీరాన్ని ముట్టి, అతని ప్రాణమును కాపాడును

గాక. ప్రభువా, ఆ మనుష్యుడు ఎంతో ఒత్తిడి క్రిందనున్నాడు, మేము గ్రహించేదాని కంటే ఎంతో ఎక్కువ ఒత్తిడిలో ఉన్నాడు. కావున దేవా, విశ్వాసులుగా మేము ప్రార్థిస్తున్నాము, మరియు ఈ గొప్ప ఘడియలో, నీవు అతని ఆయుష్షును పొడిగించెదవని, ఈ దేశముయొక్క భాగస్తులముగా, మా నాయకుడి కొరకు మేము ప్రార్థిస్తున్నాము, యేసుక్రీస్తు నామములో. ఆమేన్.

65-0123 బ్రద్దలైన తొట్లు
రమడా ఇన్
ఫీనిక్స్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2024 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org